వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 154 విశాఖపట్నం, 29 మార్చి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256

## విశాఖలో ప్రారంభమైన జీ-20 సదస్సు







విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం జీ-20 దేశాల రెండో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్(ఐడబ్ల్యూజీ) సమావేశాలు జరుగనున్నాయి. ఇప్పటికే ఈనెల 3, 4 తేదీల్లో విశాఖ వేదికగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను (జీఐఎస్) ఘనంగా నిర్వహించి దేశ, విదేశాల దృష్టిని ఆకర్షించగా, తాజాగా జరుగుతున్న జీ-20 సదస్సుతో విశాఖ నగరం మరోమారు హాట్ టాపిక్‌గా మారింది.

ఈ సదస్సు వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే థీమ్‌తో మంగళవారం ప్రారంభమైంది. అలాగే 29, 30, 31 తేదీల్లో విశాఖలో జరగనుంది.

నగరంలోని రాడిసన్ బ్లూ హెూటల్‌లో నాలుగు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు జీ-20 దేశాలతో పాటు యూరోపియన్ దేశాలకు చెందిన 57 మంది ప్రతినిధులు విశాఖ చేరుకున్నారు.

అతిథులను స్వాగతించడానికి ప్రత్యేక సాంస్కృతిక బృందాలను సిద్ధం చేశారు.

**2,500 మందితో భద్రతా ఏర్పాట్లు**

జీ-20 సదస్సు నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టారు.

సుమారు 2,500 మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు. బందోబస్తుకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల నుంచి కూడా సిబ్బందిని రప్పించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పటిష్ట ఏర్పాట్లుచేశారు.

**జీ-20 దేశాలివీ..**

అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా,ఫ్రాన్స్, జర్మనీ, భారత్,ఇండోనేసియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, దక్షిణ కొరియా, టర్కీ, యూకే, అమెరికా, యూరోపియన్ యూనియన్.

**సదస్సుకు హాజరైన సీఎం జగన్**

జీ-20 సదస్సు తొలిరోజు సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హాజరయ్యారు. సదస్సులోని ప్రతినిధులతో ముఖాముఖి మాట్లాడి అనంతరం గాలా డిన్నర్‌లో పాల్గొన్నారు. మరోవైపు జీ-20 దేశాల ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి రాష్ట్ర సమాచారాన్ని అందజేశారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను వివరించారు. ఈ సదస్సు ద్వారా విశాఖకు ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు.

**సదస్సు షెడ్యూల్ ఇలా..**

28 ఉదయం రాడిసన్ బ్లూ హెూటల్‌లో అల్పాహారం తర్వాత ప్రధాన సమావేశం హెూటల్‌లోని కన్వెన్షన్ హాలులో జరిగింది.

సా.3.30 నుంచి 6.30 వరకు మూడు రకాల సమావేశాలు నిర్వహించారు. రాత్రి 7.30 నుంచి 9.30 వరకు హెూటల్ సమీపంలోని బీచ్‌లో గాలా డిన్నర్ చేశారు. దీనికి

(మిగతా 2లో)

## శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి రోజా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టూరిజం శాఖామంత్రి ఆర్.కె.రోజాను కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధ్ రావు ట్రస్టీలు వారణాసి దినేష్ రాజ్, సంపంగి శ్రీనివాస రావు మరియు అధికారులు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ముందుగ కప్పస్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయం నందు స్వామి వారిని అమ్మ వారిని సేవించుకున్న గౌరవ మంత్రివర్యులు బేడా మండపంలో వేద పండితులచే వేద ఆశీర్వచనము తదుపరి కార్యనిర్వహణాధికారి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరం . "ఆనంద నిలయం" నందు ప్రసాద్ స్కీమ్ ద్వారా మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఏపీ టూరిజం అధికారులు. అనంతరం కేంద్రం ప్రసాద్ స్కీమ్ ద్వారా అనుమతులు ఇచ్చిన అంశాలపై మీడియాకు వెల్లడించారు గౌరవ మంత్రి శ్రీమతి అర్ కె రోజా . నెలలో టెండర్ నోటిఫికేషన్ జారీ చేస్తామని "ప్రసాద్ స్కీమ్" రెండు సంవత్సరాలు లోపు పూర్తి చేయాలని ఉన్నా కేవలం ఒక సంవత్సరంలో పూర్తి చేసి భక్తులకు అందిస్తామని తెలియ చేశారు. మొత్తం యాభై నాలుగు కోట్ల నాలుగు లక్షల రూపాయలుతో త్వరలో "ప్రసాద్ స్కీమ్" టెండర్లు పిలిచి శంఖుస్థాపన చేయడానికి టూరిజం శాఖ ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో)

## అటు సినిమాలు.. ఇటు రాజకీయం



జనసేన అధినేత పవన్ కల్యాణ్ వరుసగా రెండు సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. వారాంతంలో మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి వచ్చి వెళుతున్నారు. ఈ సమయంలో పార్టీ కార్యక్రమాల రూపకల్పన, భవిష్యత్తులో అనుసరించాల్సి వ్యూహాలు రూపొందించుకుంటున్నారు. పార్టీని నడపడానికి నగదు అవసరం కాబట్టి తమ నాయకుడు సినిమాలు చేయడం తప్పనిసరైందని జనసేన శ్రేణులు చెబుతున్నాయి. వారాహి యాత్ర కూడా చేయాలనుకున్నప్పటికీ ప్రభుత్వం నవంబరు, డిసెంబరులో ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని, చివరి 6 నెలలు వారాహితో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించవచ్చనే భావనలో పవన్ ఉన్నారు.

తెలుగుదేశం పార్టీకి జనసేనతో పొత్తు ఎంత అవసరమో.. జనసేనకు తెలుగుదేశం పార్టీతో పొత్తు కూడా అంతే అవసరం. వచ్చే ఎన్నికల్లో పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలను గెలిపించడంతోపాటు తాను కూడా స్వయంగా అసెంబ్లీలో అడుగుపెట్టాలనే కృతనిశ్చయంతో పవన్ ఉన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తువల్లే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమని భావిస్తున్నారు. రాజకీయాల్లో మొన్నటి వరకు ఢీ అంటే ఢీ అనుకున్న వైసీపీ, జనసేన మధ్య యుద్ధం జరగడంలేదు. ప్రస్తుతం వైసీపీ, తెలుగుదేశం హెూరాహెూరీగా తలపడుతున్నాయి.

పవన్ కల్యాణ్ వచ్చినరోజు, ప్రసంగించినరోజే జనసేన వార్తల్లో నిలుస్తోంది. తర్వాత షరా మామూలే. పార్టీని బలోపేతం చేయడానికి పవనే స్వయంగా పర్యటించాల్సి ఉంది. ఆయన మినహా ప్రజాదరణ కలిగిన నాయకులెవరూ పార్టీలో లేరు. దీంతో అన్ని బాధ్యతలు పవన్ పైనే ఉన్నాయని చెప్పవచ్చు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ప్రతి కుటుంబానికి రూ.లక్ష చొప్పున పవన్ ఇస్తున్నారు. తన సినిమాల రెమ్యునరేషన్ నుంచే దీన్ని ఖర్చుపెడుతున్నారు. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించే నియోజకవర్గాలపై తెలుగుదేశం పార్టీకి ఇప్పటికే ఒక అవగాహన ఉందని భావిస్తున్నారు. వైసీపీకి, జనసేనకు మాటల యుద్ధం నడిచినరోజే జనసేన ప్రభావం కనపడుతోందని, పవన్ పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తే వైసీపీని సులువుగా ఎదుర్కొంటామని జనసేన శ్రేణులు చెబుతున్నాయి. టీడీపీతో పొత్తువల్ల కొన్ని సీట్లను గెలుచుకుంటామనే ధీమా కూడా ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

## అసాంఘిక కార్యక్రమాలపై దాడులు చేసిన పోలీసులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది గంజాయి, జూదం నాటు సారా తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించారు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

కశింకోట మండలం, కశింకోట జంక్షన్ వద్ద ఎస్సై ఆదినారాయణ రెడ్డి సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, నర్సీపట్నం నుండి అనకాపల్లి వైపుగా వెళ్తున్న లారీ తనిఖీ చేయగా బియ్యం బస్తాల మాటున గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, 890 కేజీల గంజాయి మరియు లారీని స్వాధీనం చేసుకున్న కశింకోట పోలీసులు.నర్సీపట్నం టౌన్ మరియు ఎస్.రాయవరం పోలీసులు పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి 2 కేసులు నమోదు చేసి, 6గురిని అదుపులోనికి తీసుకొని, 4,720/- నగదును స్వాధీనం స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు జిల్లా పోలీసులు పటిష్ట భద్రతా బందోబస్తు నిర్వహిస్తున్నారు. వివిధ జిల్లాల్లో వరుస డిక్కీ చోరీలు జరుగుతుండడంతో జిల్లా పోలీసులు బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద గస్తీ నిర్వహిస్తూ, చోరీలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 48 మంది పై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 19 మంది పై కేసులు నమోదు చేశారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 47 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 550 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,23,215/- లను విధించారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన

(మిగతా 2లో)

## పాన్-ఆధార్ కార్డ్ లింక్ గడువు తేదీ పొడిగింపు



న్యూఢిల్లీ: పర్మినెంట్ అకౌంట్ నెంబర్. ఆధార్ కార్డ్ లింక్ చేయని వారికి కేంద్రం మరో అవకాశాన్ని ఇచ్చింది. పాన్-ఆధార్ లింక్ గడువు తేదీని జూన్ 30, 2023 వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. పన్ను చెల్లింపుదారులకు ఇంకొంత కాలం సమయం ఇచ్చేందుకు గడువు తేదీ పొడిగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం ప్రకటించింది.

ఆదాయపుపన్ను చట్టం 1961 ప్రకారం ఆధార్ నెంబర్‌ను 2023 మార్చి 31లోగా పాన్ కార్డుకు లింక్ చేయాలని తెలిపింది. 2023 ఏప్రిల్ 1 నుంచి ఆధార్ నెంబర్ లింక్ చేయని పాన్ కార్డులు చెల్లవని హెచ్చరించింది. తాజాగా, ఆ గడువు తేదీని జూన్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

కాగా, పాన్-ఆధార్ లింక్ గడువును మరో ఆరు నెలలు పొడిగించాలని.. రూ. 1000 రుసుమును కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తూ లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన వెలుడింది.

మార్చి 31, 2022కి ముందు ఆధార్-పాన్ లింక్ ఉచితంగా ఉండేది. ఏప్రిల్ 1, 2022 నుంచి రూ. 500 రుసుము విధించింది. ఆ తర్వాత జులై 1, 2022 నుంచి ఆ రుసుమును రూ. 1000కి పెంచారు. కాగా, అవసరమైన విధంగా తమ ఆధార్‌ను లింక్ చేయడంలో విఫలమైన పన్ను చెల్లింపుదారుల పాన్ జూలై 1, 2023న పనిచేయదు.

## రాజధాని అమరావతిపై జగన్ సర్కార్‌కు షాక్



ఏపీ రాష్ట్ర రాజధానిపై కొన్నిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు ఇప్పట్లో తెరపడే అవకాశాలు కనిపించట్లేదు. ఏపీకి ఏకైక రాజధానిగా అమరావతిని మాత్రమే కొనసాగించాలని అమరావతి రైతులు మరోవైపు హైకోర్టు తీర్పుపై స్టే విధించాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్లపై న్యాయమూర్తి కె ఎం జోసెఫ్, బివి నాగరత్నలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం నాడు సుదీర్ఘంగా విచారించింది. అయితే హైకోర్టు తీర్పుపై స్టేని సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో జగన్ సర్కార్‌కు ఊహించని రీతిలో ఎదురుదెబ్బ తగిలినట్టయ్యింది. పిటిషన్లపై త్వరగా విచారణ జరపాలని ఏపీ ప్రభుత్వం సుప్రీంని కోరింది. ఏపీ ప్రభుత్వ అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని పదే పదే కోరిన ఏపీ ప్రభుత్వ న్యాయవాదుల అడగడంతో సుప్రీంకోర్టు కాస్త ఆగ్రహానికి లోనైనట్లు తెలియవచ్చింది.

**విచారణ ఇలా జరిగింది..!?**

మరోవైపు.. అమరావతి రైతుల పిటిషన్‌తో పాటు ప్రభుత్వం పిటిషన్‌పై విచారణను జులై 11కి ధర్మాసనం వాయిదా వేసింది. ప్రభుత్వం తరపు పిటిషన్‌ను జులై 11న తొలి కేసుగా విచారణకు తీసుకుంటామని ధర్మాసనం చెప్పింది. మూడు రాజధానుల చట్టాలను ఉపసంహరించుకున్న తరువాత ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు అర్థం లేదన్న ఏపీ తరపు సీనియర్ కౌన్సిల్ కెకె వేణుగోపాల్ వాదనలు వినిపించారు. అయితే.. ఏపీ ప్రభుత్వ లాయర్లు చేసిన విజ్ఞప్తులను న్యాయమూర్తి జస్టిస్ కె ఎం జోసెఫ్ పట్టించుకోలేదు. జూన్ 16న జస్టిస్ కె ఎం జోసెఫ్ పదవీ విరమణ చేయనున్నారు. అందుకే కేసు విచారణను జులై 11కు వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. జులై 11న వేరే ధర్మాసనం ముందు అమరావతి కేసు విచారణకు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తను రిటైర్ అవుతున్నందున అమరావతిపై సుదీర్ఘ వాదనలు విని జడ్జిమెంట్ రాసేందుకు సమయం లేదని న్యాయమూర్తి కె ఎం జోసెఫ్ తెలిపారు. పిటిషన్ దాఖలు చేసిన వారిలో కొంతమంది రైతులు చనిపోయారని ప్రతివాదుల తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మరణించిన వారి తరపున ప్రతినిధులు ప్రతివాదులుగా ఉండేందుకు న్యాయవాదులు అనుమతి కోరారు. అనుమతించి... వారికి నోటీసులు పంపాలని ప్రభుత్వ న్యాయవాదులను ధర్మాసనం ఆదేశించింది.

**కేంద్రం ఇప్పటికే ఇలా..!**

ఇదిలా ఉంటే.. అమరావతి విభజన చట్టం ప్రకారమే ఏర్పడిందంటూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అఫిడవిట్ దాఖలు చేసింది. అంతేకాదు.. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల గురించి తమకు తెలియదని కేంద్రం స్పష్టం చేసింది. త్వరలోనే వైజాగ్‌కు మకాం మార్చుతానని పలుమార్లు

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి రోజా

శాసనమండలి సభ్యురాలు వరుదు కల్యాణి, ఈఈ శ్రీనివాస రాజు, రాంబాబు, ఆలయ అధికారులు నరసింహ రాజు పీఆర్ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖలో ప్రారంభమైన జీ-20 సదస్సు

సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలయ్యాయి.

29న హోటల్ సమీపంలోని బీచ్‌లో యోగా, మెడిటేషన్, పౌష్టికాహార వినియోగంపై నిపుణులతో అవగాహన కార్యక్రమాలుంటాయి. ఆ రోజంతా మౌలిక సదుపాయాల కల్పన అనే అంశంపై ప్రధాన సమావేశం ఉంటుంది.

30న ఉ.10 నుంచి మ.1.30 గంటల వరకు కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపు ఉంటుంది. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ముడసర్లోవ, కాపులుప్పాడ ప్రాంతాల్లో విదేశీయులు పర్యటిస్తారు. స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్, మెగా ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ పనితీరు, జిందాల్ కంపెనీ పరిధిలో నిర్వహించే వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎనర్జీ తయారీ యూనిట్ పనితీరు గురించి అధికారులు వివరిస్తారు.

31న దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్లతో పట్టణీకరణ, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సింగపూర్, దక్షిణ కొరియా ప్రతినిధులతో చర్చిస్తారు. జన్‌భాగీదారీ కార్యక్రమం కింద స్థానిక నిపుణులతో వివిధ అంశాలపై చర్చా సమావేశాలు జరుగుతాయి. అనంతరం..విదేశీ ప్రతినిధులు తిరుగు ప్రయాణమవుతారు.

**విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం**

మంగళవారం నుండి రెండు రోజుల పాటు విశాఖ నగరంలో జరుగుచున్న జి-20 శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా వివిద దేశాల ప్రతినిధులతో సమావేశం అయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంగళవారం రాత్రి 7.05ని. విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు.

రాష్ట్ర మంత్రులు విడదల రజిని, బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్ నాథ్, ఆధిమూలపు సురేష్, ఆర్.కె.రోజా ,నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జే.సుభద్ర, వి.ఎం .ఆర్. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, మున్సిపల్ స్పెషల్ సి ఎస్. శ్రీలక్ష్మి, టూరిజం స్పెషల్ సి ఎస్ రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీసు కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, శాసన సభ్యులు, గొల్లబాబురావు, కరణం ధర్మశ్రీ, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్, భాగ్యలక్ష్మి, శెట్టి పాల్గుణ, శాసనమండలి సభ్యులు, వరుదు కళ్యాణి, నాగార్జున విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి జి.-20 సమావేశం నిర్వహించే రాడిషన్ బ్లూ నకు బయలు దేరారు.

### రాజధాని అమరావతిపై జగన్ సర్కార్‌కు షాక్

జగన్ బహిరంగ సభల్లో వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో సుప్రీంలో అమరావతి కేసు విచారణలో ఏం తేలుతుందో అని రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే అనూహ్యంగా సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేయడం జరిగింది. వాస్తవానికి జనవరి 31న ఈ పిటీషన్లను దేశ అత్యున్నత న్యాయస్థానం విచారణకు రావాల్సి ఉంది. కొంత జాప్యం చోటుచేసుకోవడంతో మార్చి 28న విచారణ జరిగింది. కాగా.. రాజధాని తరలింపును ఆపాలని గతంలో ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం విదితమే.

**ఒక కేసు ఉండగా.. మరొకటి ఎందుకు..?**

ఇదిలా ఉంటే.. ఏపీ న్యాయవాదులపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 8వ నెంబర్ కేసుపై విచారణ జరుగుతుండగా ధర్మాసనం ముందు అమరావతి కేసును ప్రస్తావించేందుకు ఏపీ న్యాయవాదులు ప్రయత్నించారు. దీంతో జస్టిస్ కేఎం జోసెఫ్ అసహనం వ్యక్తం చేశారు. అమరావతి పిటీషన్‌ను వెంటనే విచారణకు తీసుకోవాలని ఏపీ తరపు సీనియర్ న్యాయవాదులు నఫ్డే, నిరంజన్ రెడ్డి ప్రస్తావించారు. అయితే ఒక కేసు సగం విచారణలో ఉండగా మరో కేసు ఎలా విచారించాలి..? అని న్యాయమూర్తి జస్టిస్ కెఎం జోసెఫ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఒక కేసు విచారణ పూర్తి కాకుండా.. మరో కేసు విచారించడం తగదని అన్నారు. న్యాయమూర్తి కె ఎం జోసెఫ్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఏపీ లాయర్లు మిన్నకుండిపోయారు.

**సుప్రీం అసహనం..!**

కాగా.. సుప్రీం కోర్టులో కేసుల విచారణ జాబితా వరుస మారడంతో అమరావతి కేసుపై విచారణ ఆలస్యమైంది. మొదటి 5 కేసుల విచారణ తర్వాత 12వ నెంబర్ నుంచి 20 నెంబర్ కేసు వరకు విచారణ జరుగుతుంది. ఆ తర్వాత 7వ నెంబర్ కేసు నుంచి 11వ నెంబర్ కేసు విచారణ జరుగుతుంది. ఆ తర్వాత 21 నుంచి 39, 41వ నెంబర్ కేసులను కోర్టు విచారిస్తుంది. ప్రస్తుతం 10వ నెంబర్ కేసుగా అమరావతి రాజధాని కేసు ఉంది. అయితే ప్రస్తుతం 8వ నెంబర్ కేసుపై విచారణ జరుగుతున్న సమయంలో అమరావతి కేసును ప్రస్తావించేందుకు ఏపీ లాయర్లు యత్నించడంతో సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది.

**అసాంఘిక కార్యక్రమాలపై దాడులు చేసిన పోలీసులు**

కల్పించి, 10 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,09,944 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,712 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి 5 కేసులు నమోదు చేసి, 5గురుని అదుపులోనికి తీసుకొని, 16 లీటర్ల నాటు సారా, 3 లీటర్ల మద్యం ను స్వాదీనం చేసుకున్నారు. జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబాల లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు.

పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తున్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ఔనత్యాన్ని దెబ్బతీస్తున్న వైసీపీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసీపీ పాలనలో శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను వైసిపి ప్రభుత్వం మంట గెలిపిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పై విరుచుకుపడ్డారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలు నుండి తిరుమలలో అనేకమైన అపవిత్ర కార్యక్రమాలు జరిగాయని ముందుగా అన్యమత ప్రచారాలకు అవకాశం ఇవ్వడం మద్యం మాంసం గంజాయి వంటి పదార్థాలను అనుమతించడం పర్యవేక్షణ లేకపోవడంతో ఇటువంటి దోపిడీదారులకు తిరుమల అడ్డగా మారడం శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తులను అచంచల విశ్వాసంతో ఉన్న ప్రజలను నమ్మకం పోయే విధంగా వైసీపీ పాలన తీసుకువచ్చిందని నాగ జగదీష్ అన్నారు. అలిపిరి వద్ద తిరుమలకు వెళ్లే భక్తులపై అనేక ఆంక్షలతో గంటల తరబడి ఇంటిలిజెన్స్ అధికారులు తనిఖీలు పేరుతో సామాన్య భక్తులను తనిఖీ చేసి వాటర్ బాటిల్ తో సహా క్షుణ్ణంగా పరిశీలన చేసే తిరుమలకు పంపిన పోలీసులకు గంజాయి మాసం మద్యం కనిపించలేదా? అని నాగ జగదీష్ ప్రశ్నించారు.

ఒకప్పుడు బియ్యాన్ని దేశం మొత్తానికి ఎగుమతి చేసిన ఆంధ్రప్రదేశ్ ను జగన్ రెడ్డి పాలనలో మాదకద్రవ్యాల రవాణాకు నిలయంగా మారిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయ ప్రాంతాల్లో ఉద్యోగం లేక నిరుద్యోగ యువత అడ్డదారులు తొక్కుతూ ఆర్థిక వనరుల కోసం గంజాయి, మాదకద్రవ్యాల సప్లై ఏజెంటుగా మారుతున్నారని వారు బలహీనతలను వైసిపి నాయకులు బడా నాయకులు ఇటువంటి వారిని మధ్యవర్తులుగా పెట్టుకొని వ్యాపారాలు కొనసాగించి రాష్ట్రం పరువు తీస్తున్నారని డబ్బు సంపాదిస్తున్నారని పోలీసులకు పట్టుబడితే యువత బలైపోతున్నారని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే తిరుపతి నగరం గంజాయి వనంగా మారిపోయిందని ఎక్కడ చూసినా యువతు గంజాయిని సేవిస్తూ దొరుకుతున్నారని ఇప్పుడు తిరుమల వరకు గంజాయి వస్తుందని గంజాయి, మద్యం,మాంసం, అక్రమ దారులను అరికట్టేలా టీటీడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. భగవంతుని దగ్గర ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదని ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులు నిర్లక్ష్య ధోరణి వదిలిపెట్టి దేవస్థాన ప్రతిష్టను దెబ్బతీయకుంటా గంజాయిని అరికట్టేందుకు పతిష్ట వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా గట్టి నిగా ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానాన్ని చైర్మన్ ను నాగ జగదీష్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బీసీ సెల్ అధికార ప్రతినిధి పెంటకోట లోవకృష్ణ పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం సందర్భంగా చెత్త రహిత నగరాల కోసం ర్యాలీ

అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం 2023 ని ఘనంగా నిర్వహించడానికి కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. 'వ్యర్థాలను తగ్గించడం, నిర్వహించడానికి స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన పద్ధతులు సాధించడం' ఇతివృత్తంతో కార్యక్రమాలు జరుగుతాయి. అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం సందర్భంగా మంత్రిత్వ శాఖ ఢిల్లీలో స్వచ్ఛోత్సవ్ ప్రదర్శన నిర్వహిస్తుంది. కార్యక్రమానికి కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి మరియు ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ కో-ఆర్డినేటర్ శ్రీ షోంబి షార్ప్ హాజరయ్యే కార్యక్రమంలో దేశం వివిధ ప్రాంతాలకు 350 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటారు. నగర మేయర్లు, కమిషనర్లు, మిషన్ డైరెక్టర్లు, వ్యాపార,సాంకేతిక నిపుణులు, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు నాయకత్వం వహిస్తున్న మహిళలు, యువకులు, సాంకేతిక సంస్థల ప్రతినిధులు, అభివృద్ధి భాగస్వాములు కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది.

కాగడాల ప్రదర్శన తో మహిళల నాయకత్వంలో అమలు జరిగే స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. దీనిలో భాగంగా 2023 మార్చి 29,30,31 తేదీల్లో వ్యర్థ రహిత నగరాల కోసం ప్రజల భాగస్వామ్యంతో ప్రదర్శనలు నిర్వహిస్తారు. ప్రదర్శన అనంతరం స్థానిక పట్టణ సంస్థ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలు, బహిరంగ స్థలాలు, రైల్వే మార్గాలు, ప్రజా మరుగుదొడ్లను శుభ్రం చేసే కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమంలో పాల్గొనడానికి ఇప్పటికే 2000 కి పైగా నగరాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి.

**స్వచ్ఛోత్సవం - అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం:**

స్వచ్ఛోత్సవం - అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవం సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించడం తో పాటు వ్యర్థ రహిత నగరాల అభివృద్ధికి అమలు చేయాల్సిన ఉత్తమ విధానాలు, వ్యర్థ రహిత నగరాల నిర్మాణంలో మహిళలు, యువత పాత్ర అంశాలపై చర్చలు జరుగుతాయి. వ్యర్థ రహిత నగరాల అభివృద్ధిపై సంబంధిత నగర మేయర్ వ్యాపార, సాంకేతిక అంశాలపై చర్చలు జరుపుతారు. న్యూక్లియర్ సేఫ్టీ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్, యూఎన్ఈపీ ఫెడరల్ మంత్రిత్వ శాఖ జీఐజెడ్ సహకారంతో కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

పారిశుధ్య అంశాలపై ప్రజల ఆలోచన విధానం, ప్రవర్తన మారేలా చూడాలన్న లక్ష్యంతో 2014 అక్టోబర్ 2వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి అమలు జరుగుతున్న కార్యక్రమాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ అతి పెద్ద కార్యక్రమంగా గుర్తింపు పొందింది. స్వచ్ఛ భారత్ మిషన్ ను మరింత పటిష్టంగా అమలు చేయడానికి శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాలను నిర్వహించి వ్యర్థరహిత నగరాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా రూపొందిన స్వచ్ఛ భారత్ మిషన్- అర్బన్ 2.0 పథకాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2021 అక్టోబర్ ఒకటో తేదీన ప్రారంభించారు. పర్యావరణహిత జీవనశైలి (లైఫ్) విధానాన్ని శ్రీ నరేంద్ర మోదీ 2021 నవంబర్ 1న గ్లాస్గో లో జరిగిన కాప్ 26 సమావేశంలో ప్రతిపాదించారు. యూఎన్ఈపీ ప్రతిపాదించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఈ విధానం సహకరిస్తుంది. అర్థంలేని అవసరం లేని విధ్వంసానికి పాల్పడకుండా అవసరాల మేరకు ప్రణాళిక ప్రకారం సహజ వనరులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని భారతదేశం ప్రతిపాదించిన 'లైఫ్' విధానం సూచిస్తుంది.

మహిళల నాయకత్వంలో మూడు వారాల పాటు అమలు జరిగే స్వచ్ఛోత్సవం కార్యక్రమాన్ని శ్రీ హర్దీప్ సింగ్ పూరి 2023 మార్చి 8న ప్రారంభించారు. మహిళల నుంచి మహిళల నాయకత్వంలో పారిశుధ్య కార్యక్రమాలు అమలు జరగాలన్న లక్ష్యంతో స్వచ్ఛోత్సవం అమలు జరుగుతుంది. అన్ని రంగాలకు చెందిన మహిళలు కార్యక్రమంలో పాల్గొనేలా చూసి, మహిళల నాయకత్వంలో వ్యర్థ రహిత నగరాల నిర్మాణం జరిగే విధంగా స్వచ్ఛోత్సవం అమలు జరుగుతుంది.

మూడు వారాల పాటు అమలు జరిగిన స్వచ్ఛోత్సవం 2023 మార్చి 29న ముగుస్తుంది. 30 వ తేదీని అంతర్జాతీయ శూన్య వ్యర్థ దినోత్సవంగా పాటిస్తారు.

పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛత కోసం పనిచేస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలు లేదా మహిళా నేతృత్వంలోని సంస్థలను గుర్తించడానికి ఉమెన్ ఐకాన్స్ లీడింగ్ స్వచ్ఛత (విన్స్) అవార్డులు 2023 ప్రకటించారు. స్వచ్ఛత అంశంపై అవగాహన కల్పించడానికి మంత్రిత్వ శాఖ స్వచ్ఛత యాత్ర నిర్వహించింది. వ్యర్థాల నిర్వహణ ద్వారా పారిశ్రామికవేత్తలుగా మారిన స్వయం సహాయక బృంద సభ్యులు వివిధ రాష్ట్రాలలో పర్యటించి అనుభవాలు పంచుకున్నారు. యాత్రలో స్వచ్ఛ దూతలుగా తొలిసారిగా పాల్గొన్న స్వయం సహాయక బృంద సభ్యులు వ్యర్థాల నిర్వహణపై అమలు జరుగుతున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసి చర్చల ద్వారా వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకున్నారు.

## కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా కింద... ఆరేళ్లలో ఏపీకి 1 లక్షా 88 వేల కోట్లు

న్యూఢిల్లీ: జీఎస్టీతో సహా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన పన్నుల మొత్తంలో ఆంధ్రప్రదేశ్ వాటా కింద గత 6 సంవత్సరాల్లో (2017 నుంచి 2023 మార్చి 10 వరకు) 1,88,053.83 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పంకజ్ చౌదరి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాల వాటా కింద విడుదల చేస్తున్న పన్నుల ఆదాయం గత 5 ఏళ్ళుగా తగ్గుతూ వస్తోందా? అంటూ రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు.

కేంద్ర వసూలు చేసిన పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా కింద 2017-18లో 29,001.25 కోట్లు, 2018-19లో 32,787.03 కోట్లు, 2019-20లో 28,242.39 కోట్లు, 2020-21లో 24,460.59 కోట్లు, 2021-22 లో 35,385.83 కోట్లు, 2022-23 మార్చి 10 నాటికి 38,176.74 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే దేశంలోని 29 రాష్ట్రాలకు ఆయా రాష్ట్రాల వాటా కింద గడిచిన ఆరేళ్ళలో 45,11,442.86 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. 2017-18లో6,73,005.29 కోట్లు, 2018-19లో 7,61,454.15 కోట్లు, 2019-20లో 6,50,677.05 కోట్లు, 2020-21లో 5,94,996.76 కోట్లు, 2021-22 లో 8,82,903.79 కోట్లు, 2022-23 మార్చి 10 నాటికి 9,48,405.82 కోట్లు ఆయా రాష్ట్రాల వాటా కింద విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఆర్థిక సంఘం సిఫార్సుల



ప్రకారం కేంద్రం పన్నుల ద్వారా వసూలు చేసిన నికర ఆదాయంలో రాష్ట్రాల వాటా కింద నెలవారీ ప్రాతిపదికన పంపిణీ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ నికర ఆదాయాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 279 ప్రకారం కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ద్వారా నిర్ధారించి, ధృవీకరిస్తారని కూడా మంత్రి తెలిపారు.

**పంచాంగం**

బుధవారం 29-03-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత ఋతువు
చైత్ర మాసం

తిథి : శు. అష్టమి రా. 09.54
నక్షత్రం : ఆరుద్ర రా. 09.07
వర్జ్యం : లేదు


సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

### జి-20 వసుదైక కుటుంబం ఒకే భూమి ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విమానాశ్రయంలో మంగళవారం జి-20 వసుదైక కుటుంబం ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు పుస్తకాన్ని రాష్ట్ర మంత్రులు మంత్రి ఆర్.కె. రోజా, ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్ నాథ్ లు ఆవిష్కరించారు. జి-20 మౌలిక సదుపాయాల పనుల గ్రూప్ సమావేశాలు ఈ నెల 28,29,30 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో విమానాశ్రయంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్ కె రోజా పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులతో పాటు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## టెక్సాస్‌లో ఘనంగా తెలుగు సాహిత్య స్వర్ణోత్సవ సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో టెంపుల్‌టెక్సాస్ నగరంలో మార్చి 25 , 26 తేదీలలో 50వ టెక్సాస్ తెలుగు సాహిత్య స్వర్ణోత్సవ సదస్సు జరిగింది.వివిధ రాష్ట్రాలనుండి వంగూరి చిట్టెన్‌రాజు, వై.వి.రావ్, తుర్లపాటి ప్రసాద్, డాక్టర్ సుమ పోకల, డాక్టర్ ప్రసాద్ పోకల, రామ్‌డొక్కా, ఇరువంటి శ్రీనివాసరావు, సత్యం మందపాటి, శాయి రాచకొండ, జీడిగుంట విజయసారధి, కొలవాసి శర్మ, రాజేశ్వరావు టేకుల్, కోసూరి ఉమాభారతి, విజయభాస్కర్ రాయవరం వంటి ఎందరో ప్రముఖులు మేధావులు రచయితలు రచయిత్రులు కళాకారులు అయిన తెలుగువారు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న ఈ సదస్సు ప్రారంభదినం మార్చి 25న సిరికోన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో జొన్నలగడ్డ రాంభొట్లు-సరోజమ్మ స్మారక పురస్కారం కోసం 2022 సంవత్సరానికిగాను నిర్వహించిన డయస్పొరా(ద్విసాంస్కృతిక ఇతివృత్తం) నవలల పోటీలో ప్రత్యేక బహుమతి విజేతలయిన 'నిరంతరం తరం తరం' నవలా రచయిత్రి పి.వి.శేషారత్నం( విశాఖపట్నం)వారి శ్రీవారు ప్రముఖ పాత్రికేయులు శ్రీపి.వి సత్యనారాయణ గారితోను , 'ఎక్కవలసిన రైలు' రచయిత శ్రీ మందపాటి సత్యం(టెక్సస్)గారిని వారి శ్రీమతితోను కలసి పురస్కార ప్రదాతలయిన జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం దంపతులు మెమొంటో దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. విదేశాలకు వలసబోయిన తెలుగువారి ద్విసాంస్కృతిక జీవన విధానం ఇతివృత్తంతో రచించిన శేషారత్నంగారి 'నిరంతరం తరం తరం' నవలపై ప్రముఖ రచయిత విశ్లేషకులు సమీక్షకులు ఎన్నో కథానాటికల పోటీల న్యాయనిర్ణేత అయిన శ్రీకంఠస్ఫూర్తిగారు అందించిన సమీక్షను డల్లాస్ యుయస్‌టి ప్రొఫెసర్ డాక్టర్ తేజస్వి పారుపూడి చదివి వినిపించినపుడు సభలోనివారంతా అభినందనపూర్వకంగా విశేషంగా కరతాళధ్వనులు చేసారు.విశాఖపట్నం వాస్తవ్యురాలయిన శ్రీమతి పి.వి.శేషారత్నంగారు నలభై సంవత్సరాలు ఆకాశవాణి విశాఖపట్నం హైద్రాబాద్ కేంద్రాలలో అనౌన్సర్‌గా శ్రోతలకు చిరపరిచితులు.కథా నాటక రచయిత్రిగా వీరు ఆకాశవాణిలో జాతీయస్థాయిలో తమ రచనలకు ఎన్నెన్నో పురస్కారాలు అందుకోవడమేకాదు...సైట్ సంస్థకోసం వీరు రచించిన 'ఏనుగు లక్ష్మణకవి' రూపకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నంది అవార్డుతోబాటు సి.పి బ్రౌన్ అకాడమీ వంటి సంస్థలనుండి వివిధ ప్రముఖ పత్రికలనుండి దాదాపుగా అరవైకి పైగా తమ కథలకు నవలలకు కవితలకు నాటకాలకు ఎన్నో అవార్డులు బహుమతులు అందుకున్నారు.పురస్కారగ్రహీత శేషారత్నం గారు మాట్లాడుతూ 'మన తెలుగువారు జీవితంలో ఎదిగేందుకు పరాయి దేశాలకు వలసవచ్చినా జన్మభూమిని మన భారతీయ మూలాలను సంస్కృతిని మరచిపోకుండా భారతీయతను ప్రతిబింబించే కూచిపూడివంటి నాట్యాలను కర్ణాటక భక్తి సంగీతాలను వేదికపై ప్రదర్శిస్తూ ప్రాచీన నవీన తెలుగు కవులను గాయకులను సంస్మరించుకుంటూ ఇలా వేడుకలు జరుపుకోవడం చూస్తున్నందుకు ఎంతో సంబరంగా ఉంది' అంటూ తమ సంతోషాన్ని వ్యక్తంచేయడమేకాకుండా తన నవలకు ఎంతో అభిమానంతో పురస్కారాన్ని అందించిన జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం దంపతులకు, నవలాసమీక్షకులు శ్రీకంఠస్ఫూర్తిగారికి ధన్యవాదాలు తెలియజేసారు. విశాఖ వాస్తవ్యురాలు అయిన శేషారత్నంగారు అంతర్జాతీయంగా ఇలా నవలా పురస్కారం అందుకోవడం మనతెలుగువారందరికీ గర్వకారణం.

# విశాఖ సమాచారమ్

బుధవారం 29-03-2023


## వీర్ సావర్కర్

ఒక కొబ్బరికాయ పీచుతీయాలంటే కత్తికోసం వెదుకుతాం!

అదే గోళ్ళతో తీయమంటే!

వామ్మో! ఎంత కష్టం!

అట్లాంటిది ప్రతి రోజూ రెండు బస్తాల కొబ్బరికాయలు చేత్తో పీచుతీసి, గానుగలో వేసి ఎద్దుకు బదులుగా తాను గానుగాడి నూనె తీసి,ఒంటరిగా చీకటికొట్లో

25 సంవత్సరాలు మగ్గిమగ్గి ,

బొగ్గుతో గోడలమీద కవితలువ్రాసి, వ్రాసినదానిని కంఠస్తం చేసి తదనంతర జీవితంలో పుస్తకంగా అచ్చువేయడం మానవమాత్రుడికి సాధ్యమవుతుందా!

దానికి ఎంత ఓర్పు! కావాలి!

ఎంత మానసిక దృఢత్వం కావాలి!

అసలు అలాంటి మనిషి పుట్టాడా?

లేకేం ఉన్నాడు !

అలాంటి మనిషాకడు మన స్వాతంత్ర్య సమరయోధుడని ఎంతమందికి తెలుసు?

మన పాఠ్యపుస్తకాలు అసలు ఆయన గురించి చెప్పాయా!

అండమాన్ సెల్యులర్ జైలులో గాలి వెలుతురు దూరని గదిలో 25 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష ఏకబిగిన అనుభవించి జీవితంలోని యవ్వనాన్ని దేశంకోసం ధారపోసిన మహనీయుడు

" స్వాతంత్ర్య వీరసావర్కర్ "

ఒకరిద్దరివల్లనే మనకు స్వాతంత్ర్యం రాలేదు !

అది ఎంతోమంది త్యాగధనులు జీవితాన్ని తృణప్రాయంగా భావించి స్వాతంత్ర్య కదనరంగంలో కొదమసింగాల్లా దూకటం వలన వచ్చింది !

వారిలో సావర్కర్ అగ్రగణ్యులు !

వీరసావర్కర్ ఎంతోమంది వీరులలో స్పూర్తి రగిలించేవారు. ఆయన చుట్టూ లండన్ లో ఎంతో మంది దేశభక్తులు గుమికూడేవారు ! వారికి గురుస్థానం ఈయనదే !

వారు ..భాయీపరమానంద్,వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ, వి.వి.స్ అయ్యర్..,సర్దార్ సింగ్ రాణా ,మేడమ్ కామా !, బాపట్ , ఎమ్.పి.టి. ఆచార్య ,మదన్ లాల్ దింఘ్రా.......

ఇలా ఎంతోమందికి ఉపదేశగురువు ఆయన !

మన దురదృష్టం ఏమిటో కానీ ఇంతమంది,ఇంకా ఎంతోమంది అకళంక దేశభక్తుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్యం అని మన పిల్లలకు తెలియకపోవడం !

వీరుల చరిత్ర మనం పిల్లలకు చెప్పక ఎవరో ఒకరిద్దరి వల్ల స్వాతంత్ర్యం వచ్చింది అనే అబద్ధాలు విరివిగా ప్రచారం చెయ్యడం ! వాటినే పిల్లలు నమ్మడం !

వీరసావర్కార్ ను చదవండి చదివించండి !!!

సావర్కర్ అంటే మొక్కవోని ఉక్కు సంకల్పం

సావర్కర్ అంటే స్ఫూర్తి

సావర్కర్ అంటే రగిలే నిప్పుకణం

సావర్కర్ అంటే సాహసం

సావర్కర్ అంటే తలవంచని వ్యక్తిత్వం

సావర్కర్ అంటే నిజాయతి

సావర్కర్ అంటే నీతి

సావర్కర్ అంటే ధైర్యవంతుల గుండె చప్పుడు...

25సంవత్సరాలు ఒంటరి జైలు జీవితం ఎంత కఠినమో అర్ధం అవుతుంది..

వీర్ సావర్కర్ లాంటి వారు లక్షల మంది జీవితాలను ధార పోయడంతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని చాలా సుఖంగా అనుభవించేస్తున్నాం మనం.

## బాదంగీర్ సాయికి 'సంగమం' సంస్థ ఉగాది పురస్కారం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హైదరాబాద్ కు చెందిన సంగమం సంస్థ పాతికేళ్ల ప్రస్థానంలో భాగంగ నిర్వహించిన శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కారంను నాటకం ఊపిరిగా, శ్వాసగా, రక్తం పంచుకున్న కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా భావించి జీవిస్తున్న అద్వితీయ వ్యక్తి బాదంగీర్ సాయి (ఏపీవీఎస్ మూర్తి)కి ఉగాది పురస్కారం వరించినది. సినీ, ఆధ్యాత్మిక ఇతర రంగాల ఉద్దండుల చేతుల మీదుగా విశిష్ట వ్యక్తి బాదంగీర్ సాయికి తెలుగు ఆధ్యాత్మిక, సినీ రంగం, హాస్య ప్రముఖుల చేతుల మీదుగ ప్రదానం చేసిన సంగమం సంస్థ అధినేత సంజయ్ కిశోర్ కు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ లక్ష్మీ కాపూల్, హొటల్ సెంట్రల్ కోర్టు ప్రాంగణంలో జరిగిన ఉగాది అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సినీ హీరో బాలాదిత్య, వెండితెర హాస్య నటగుళికలు పాకీజా, శ్రీలక్ష్మి, బోరింగ్ పాప అనబడే జయలలిత, సీనియర్ నటి అన్నపూర్ణ, సీనియర్ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు తదితరులు బాదంగీర్ సాయికి అందజేసిన ఉగాది పురస్కారం సముచిత వ్యక్తికి సమున్నత పురస్కాంగా పలువురు ప్రశంసలు కురిపించారు. అన్నమాచార్య పూర్వ ప్రాజెక్టు డైరెక్టర్ శోభరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంగీత సాంస్కృతిక సామాజిక సేవ తత్పురులు ఎస్. శ్రీమణి సంగమం జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. నాటక రంగంలో విశిష్ట సేవలు (విశాఖపట్నం) చేస్తున్న బాదంగీర్ సాయితో పాటూ నటనా రంగం నుంచి సునామి సుధాకర్ (హైదరాబాద్), వేదవతి భాగవతారిణి- హరికథ (ఒంగోలు), లక్కరాజు సాయి - సాంస్కృతిక సేవ (తెనాలి), జి. సుభద్ర-సామాజిక సేవ(మదన పల్లి)లు పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. జబర్దస్త్ అప్పారావు తదితర పలువురు హాస్య ప్రముఖులు స్వయంగా పాల్గొనగా నిర్వహించిన ఈ ఉగాది పురస్కారాల కార్యక్రమం ఆద్యంతం రసత్తరంగా హృద్యంగా సాగి మనోల్లాసంను కలిగించింది.

ముఖ్య అతిథిగా పాల్గొన్న శోభరాజ్ మాట్లాడుతూ సంగమం అధినేత సంజయ్ కిశోర్ అందించిన పురస్కారాలు శోభాయ మానంగా ఉన్నాయన్నారు. బాదంగీర్ సాయి వంటి ఉద్దండులకు చోటిచ్చినందుకు అభినందనలు తెలిపారు. నిర్వాహకులు సంజయ్ కిశోర్ మాట్లాడుతూ ఉగాది పురస్కారాల ప్రదానంలో అంతులేని సంతృప్తి చోటుచేసుకుందని అన్నారు. బాదంగీర్ సాయి వంటి నిస్వార్థ సేవకులకు సంగమం సంస్థ వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. బాదంగీర్ సాయి మాట్లాడుతూ నాటక రంగంతో ముడిపడిపోయిన తన జీవితంలో కళారంగంకు అంకితమై జీవిస్తున్న తనను స్ఫూర్తిగా తీసుకుని ఔత్సాహికులు ముందుకు వస్తే కళకు, కళాకారులకు ఊతం, జీవితం, అందమైన భవితవ్యం కావాలని, అలాంటి మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు. తన జీవితాంకం వరకూ రెట్టించిన ఉత్సాహంతో రంగస్థలం శ్వాసతోనే రంగస్థలం ఊపిరిగా సాగుతానన్నారు.

## మానవజాతి అదృష్టం కొబ్బరికాయ పాలు తల్లిపాలకు సమానం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానవజాతి అదృష్టం కొబ్బరికాయ పాలు అని అవి తల్లిపాలకు సమానం అని పద్మశ్రీ డాక్టర్ ఖాదరవల్లి పేర్కొన్నారు.

కొబ్బరి పాలతో మొదలుపెట్టి ఒక రోజు కూడా డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా ఒక అమ్మాయిని ఇచ్చాను అన్నారు. తను విజ్ఞానిని కాబట్టి ఇలాంటి ప్రయోగాలు చేసుకుంటూ శ్వేత విప్లవం టు తెచ్చి ఆరోగ్య సమస్యలు తెచ్చారని పేర్కొన్నారు. హరిత విప్లవం పేరుతో రసాయన ఎరువులు, రసాయన క్రిమిసంహారకాలు తీసుకొచ్చి అనేక అనారోగ్య సమస్యలు తీసుకొచ్చారని, జీవవైవిద్యానికి ముప్పు తెచ్చారని పేర్కొన్నారు.

పింక్ రెవల్యూషన్ అని పెద్ద ఎత్తున జంతువులను పెంచి మాంసం రెడీ చేస్తున్నాను అని పేర్కొన్నారు. ఇవేవీ ఆరోగ్యకరం కాదన్నారు. మధుమేహం రోగాన్ని మొదటిగా గుర్తించిన దేశం మనదే అన్నారు, ఇది మన పురాణాలు లో రాశారు అని ఆయన వివరించారు. చిరుధాన్యాలు ఉంచండి ఎప్పుడైతే మానవజాతి ఎరువులు వేసి నీళ్లు కట్టి వరి బియ్యం గోధుమలు పెంచి క్రిమి కీటకాల నివారణకు రసాయన ముందు పదార్థాలు వాడటం మొదలుపెట్టినందు వల్ల అనేక రకాల పక్షులు అంతరించే అన్నారు. చిరు ధాన్యాలు తిరిగి చల్లితే భూమ్మీద మరలా అన్ని రకాల పక్ష జాతులు వచ్చి చేరతాయి అన్నారు. పక్షులు ఉంటే భూమికి సారం అన్నారు. 42% భూమిని ఈ సి ఫోర్ గ్లాసెస్ లేకుండా చేసి వరిబియ్యం పెంచడం మొదలు పెట్టి మన భూమిని సర్వనాశనం చేశారన్నారు. ఇకనైనా ఆలోచించి చిరుధాన్యాలు పండించి సమస్త జీవవైవిధ్యాన్ని కాపాడాలన్నారు. ఖాదర్ వలీ గారు దరఖాస్తు లేకుండా నే పద్మశ్రీ అవార్డు పొందారని ఎం ఎల్ సీ మాధవ్ కొనియాడారు. ప్రపంచ సిరి ధాన్యాలు సంవత్సరం గా ఈ ఏడాది నా ప్రకటిం చడం గర్వకారణం అని అన్నారు. కళాభారతి అధ్యక్షుడు ఎం ఎస్ ఎన్ రాజు, విజయ నిర్మాణ్ అధినేత విజయ్ కుమార్, గో ఆధారిత వ్యవసాయ దారుల సంఘం నేతలు జలగం కుమార స్వామి, ఎం ఎస్ ఎన్ రాజు, ఎం యుగంధర్ రెడ్డి, దాట్ల వర్మ, జీ ఎస్ నాగరాజు, శ్రీదేవి తదితరులు ఈ సందర్భంగా ఖాదర్ వలీ నా సన్మానించారు. జే వీ రత్నం, అశోక్ కుమార్, కళాభారతి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కంబైన్డ్ రిక్రూట్ మెంట్ టెస్టులకు ఏర్పాట్లు పూర్తి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఏప్రిల్ 1,2 తేదీల్లో జరగనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారి కంబైన్డ్ రిక్రూట్ మెంట్ టెస్టులకు ( ఆర్.టి-2 నుండి 5 ) ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా రెవిన్యూ అధికారి యస్.శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కంబైన్డ్ రిక్రూట్ మెంట్ టెస్టుల నిర్వహణపై సంబంధిత అధికారులతో డి.ఆర్.ఓ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంబైన్డ్ రిక్రూట్ మెంట్ టెస్టులకు సంబంధించిన మెటీరియల్ ప్రధాన కార్యాలయానికి చేరిందన్నారు. రెండు రోజులు పాటు ఈ పరీక్షలు జరగనున్నాయని, ఇందుకోసం రెండు కేంద్రాలను (విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఏ.వి.యన్.కళాశాల) ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆయా కేంద్రాల్లో పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని, మెటీరియల్ అదేరోజున ఉదయం 07.00గం.లకు పరీక్షా కేంద్రాలకు పంపడం జరుగుతుందని వివరించారు. ఏప్రిల్ 1వ తేది ఉదయం 9.30గం.ల నుండి 11.30గం.ల వరకు విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోనూ, మధ్యాహ్నం 2.00గం.ల నుండి సాయంత్రం 4.00గం.ల వరకు విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలతో పాటు ఏ.వి.యన్.కళాశాలలో పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. ఏప్రిల్ 2వ తేది ఉదయం 9.30గం.ల నుండి 11.30గం.ల వరకు విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఏ.వి.యన్. కళాశాలలోనూ, మధ్యాహ్నం 2.00గం.ల నుండి సాయంత్రం 4.00గం.ల వరకు విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని, సిబ్బంది కూడా తీసుకువెళ్లేందుకు అనుమతిలేదన్నారు. పరీక్షలు ఆఫ్ లైన్ లో జరుగుతున్నందున పరీక్షా కేంద్రాల్లో బందోబస్తు, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, వైద్యసదుపాయం వంటి వాటిని ఆయా శాఖాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. సీల్ చేయబడిన జవాబు పత్రాలను ఎప్పటికపుడు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించేలా చర్యలు తీసుకోవాలని తపాలా శాఖాధికారులను డి.ఆర్.ఓ ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఏ.వి.యన్.కళాశాలల అధ్యాపకులు డా. యస్.శోభారాణి, ఎస్ .హెచ్.ఎం.సింహాద్రినాయుడు,.స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వెంకటరావు, తపాలా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్., జి.వి.యం.సిల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు సహకారం

### పరిశ్రమల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామా రావు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ లో పది వేల మంది కి ఉపాధి లక్ష్యంగా msme development corporation ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బీ వీ రామారావు వెల్లడించారు. హొటల్ దశపల్లాలో మంగళ వారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంస్థ ఏర్పాటుకి గాను అనకాపల్లి జిల్లా అ చ్యుతాపురంలో 110 ఎకరాలు స్థలం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హొదా కన్నా ప్యాకేజీ ఏమాత్రం మంచిది కాదు అన్నారు. అప్పట్లో ఈ విషయంలో అప్పటి సీఎం చంద్రబాబు ను తాను వ్యతిరేకించా అని గుర్తు చేశారు. తాము ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా పరిశ్రమలకు ముడి సరుకులు సరఫరా చేస్తాము అని తెలిపారు. గాజువాక ఆటో నగర్ లో గల కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎంఎస్ఎంఈ వలన ఏమాత్రం ఉపయోగం లేదు అన్నారు. గత 30 ఏళ్లుగా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. ఆసక్తి గల వారు 98666- 49369 నంబర్ కి కాల్ చేస్తే పరిశ్రమల స్థాపనకు సహకారం అందిస్తానని అన్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సమ్మిట్ ల వలన ఎటువంటి ప్రయోజనం లేదు పబ్లిసిటీ కి మాత్రమే ఉపయోగ పడుతుంది అన్నారు. రాష్ట్ర మంత్రులకు వారి శాఖల మీద అవగాహన లేదు

అన్నారు. పరిశ్రమలు అభివృద్ధికి కృషి చేస్తూ వుంటాను అని స్పష్టం చేశారు.

## అనకాపల్లి జిల్లా ఘోర అగ్నిప్రమాదం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాకరావుపేట మండలం నామవరం గ్రామంలో ఘోర అగ్నిప్రమాదం. నేషనల్ హైవే ట్రాక్టర్ పై ఉన్న గడ్డికి విద్యుత్ వైర్లు తగలడంతో షార్ట్ సర్క్యూట్ అయింది. సుమారు 15వేల వరకు నష్టం స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే స్పందించిన అగ్నిమాప సిబ్బంది వచ్చి మంటలను అదుపులో తీసుకుంది.

## దాసరి రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల మరణించిన స్థానిక 93 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దాసరి రాజు కుటుంబ సభ్యులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం పరామర్శించారు. దాసరి రాజు ఆకస్మిక మృతి పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భగవంతుడు రాజు ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు. అలాగే రాజు కుటుంబ సభ్యులకు మంత్రి అమర్నాథ్ తన సానుభూతిని తెలియజేశారు. మంత్రి అమర్నాథ్ తో పాటు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు తదితరులు ఉన్నారు.

## 31న తలపెట్టిన 24గంటల మన్యం బంద్ కు అందరూ సహకరించాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఈనెల 31 వ తారీఖున తలపెట్టిన 24 గంటల మన్యం బందుకు అందరూ సహకరించాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్లారి గురుదొర, అన్నారు ఈ సందర్భంగ మండలం అధ్యక్షులు దుంబరి సన్యాసిరావు మాట్లాడుతూ.. 24న తేదీన శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకిలను ,బెంతు ఒరియా లను ST జాబితాలో కలుపు తీర్మానం చేసింది.. ఆ తీర్మానం వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో మన్యం బంద్ కు JAC, అఖిలపక్షం నాయకులు అందరు పిలుపునిచ్చారు.కావున ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ పాల్గొని బందుని సంపూర్ణంగా విజయవంతం చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,కర్షక,ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఆదివాసి సంఘాలు, మహిళా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపై చేస్తున్న బంద్ కు స్థానిక వ్యాపారస్తులు, దుకాణాలు,హోటలు,లాడ్జీలు, అన్ని రకాల వ్యాపార సంస్థలు బంద్ కు సహకరించ వలసిందిగా కోరుతున్నాం. టూరిస్టులు ఇబ్బందులు పడకుండా ముందు రోజు అనగా 30 తేదీన మన్యం విడిచిపెట్టి వెళ్లి పోవాలని,31 నా ఎవరు రాకుండా రిసార్ట్స్, లాడ్జీల యాజమాన్యాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, శాంతి యుతంగా జరుగుతున్న బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని, మన్యం బంద్ జరుగుతున్న ప్రాంతంలో %=ు జ% బస్‌లు కూడా తిరగకుండా డిపో మేనేజర్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నం, ఆదివాసిగా పుట్టిన ఉద్యోగులు అందరూ తప్పకుండా సెలవు పెట్టుకుని ఆ రోజు బంద్ కు రావాలని, రానివారు ఆదివాసి ద్రోహులుగా మిగిలి పోతారని తెలియజేస్తున్నాం.విధ్యార్దులు, నాయకులు, మేధావులు, రైతులు, అందరు తప్పకుండా సహకరించాలి ఆయన అన్నారు.

## విశాఖలో విద్యార్థిని ఆత్మహత్య

### విశాఖలో వరస ఆత్మహత్యలు అందులో అధిక సంఖ్య విద్యార్థులే

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నారాయణ కాలేజీలో ఇంటర్ సెకండియర్ విద్యార్థిని ఆత్మహత్య... కడుపులో నొప్పి ఉండడం వల్ల రెండు రోజులు హాస్పిటల్ చుట్టూ తిరిగానని.... పరీక్షలలో తనకు బాగా మార్కులు రావనే మనస్థాపం తో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన... పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో, బోయపాలెం దగ్గర గల నారాయణ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుచున్న ఓ మైనర్ బాలిక ఆత్మహత్య... విద్యార్థిని వెంటనే కొమ్మాదిలో గల గాయత్రి హాస్పిటల్ కి తరలించగా కానీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారణ చేశారు. బాలిక ఆత్మహత్య వెనుక చదువుల ఒత్తిడే కారణమా..? ఇంకేదైనా ఉందా అన్న కోణంలో ఆరాతీస్తున్నారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నా పీఎంపాలెం పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సెల్ఫీ వీడియోతో భార్యాభర్తలు ఆత్మహత్య

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆత్మహత్య చేసుకుంటానని సెల్ఫీ వీడియో తీసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. చిత్రాడ వరప్రసాద్ (47) స్టీల్ ప్లాంట్ ఉద్యోగి భార్య మీరా (41) సెల్ఫీ వీడియో తీసి బంధువులకి కుటుంబ సభ్యులకి పంపించారు. విషయం తెలుసుకున్న కుమారుడు కృష్ణసాయితేజ19 సంవత్సరాలు దువ్వాడ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అనకాపల్లి కొప్పాక ఏలూరు కాలువ వద్ద చెప్పులు హ్యాండ్ బ్యాగు మొబైల్ ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన దువ్వాడ పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సింది.

## ఆసరా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అదీప్ రాజ్




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ సంత బయలు వద్ద బుధవారం ఉదయం 9 గంటలకు మూడో విడత వైఎస్సార్ ఆసరా లబ్ధిదారుల వారోత్సవాలు లలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులు గా పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ పాల్గొని లబ్ధిదారులకు వైఎస్సార్ఆసరా మూడో విడత చెక్కులను స్వయం సహాయక సంఘాలకు అందచేస్తారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ ,జెడ్పీటీసీ సభ్యులు పి.ఎస్.రాజు ,వైస్ ఎంపీపీలు బంధం నాగేష్ , బూస అప్పలరాజు అతిథులుగా విచ్చేయు చున్నారు. కావున పరవాడ మండలంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నామినేటెడ్ పదవులలో వున్న నాయకులు , పార్టీ పదవులలో వున్న నాయకులు గ్రామ సచివాలయ కన్వీనర్లు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పార్టీ అద్యక్షులు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ,అధికారులు మరియు స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని రామారావు కోరారు.

# మహిళలపై ఆర్థిక భారం పడకుండా వైఎస్సార్ ఆసరా పథకం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మహిళలపై ఆర్థిక భారం పడకుండా, ఎలాంటి అడ్డంకులు లేకుండా స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడే విధంగా చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. ఆసరా ఉత్సవాల్లో భాగంగా కాకినాడ జిల్లా పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

**మూడో విడతలో 1,438 డ్వాక్రా సంఘాలకు రూ. 14.69 కోట్ల లబ్ధి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పెదపూడి మండలంలో వైయస్సార్ ఆసరా పథకం మూడో విడతగా 1,438 స్వయం సంఘాలకుగాను రూ. 14.69 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఆసరా సొమ్మును గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే ఆ కుటుంబం మొత్తం ఉన్నతంగా ఎదుగుతుందనే గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కేంద్రీకృతంగా వైఎస్సార్ ఆసరాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు అన్నిటిలో మహిళల భాగస్వామ్యంతోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలని.. తమ కుటుంబాలను, పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టరు తెలిపారు. రాష్ట్రంలోనే కాకినాడ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు చాలా చురుగ్గా ఉంటున్నారన్నారు. జిల్లాలో అర్నెల్ల క్రితం యూ. కొత్తపల్లిలో స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో చేయూత మహిళా మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని వివిధ సంక్షేమ పథకాల్లో వచ్చిన లబ్ధిని పెట్టుబడిగా పెట్టి మంచి లాభాలు ఆర్జిస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా సామర్లకోట, తొండంగి, కిర్లంపూడిలో మహిళా మార్టులను నెలకొల్పడం జరిగిందని ఇదే స్ఫూర్తితో మరో రెండు నెలల్లో పెదపూడి మండలంలో కూడా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఒక మహిళా మార్ట్ నెలకొల్పేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సామర్లకోటలో ఇటీవల ప్రారంభించిన వస్త్ర తయారీ యూనిట్ను మహిళలందరూ సందర్శించాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా పక్షపాతిగా మహిళలు వారి కాళ్లపై వారు నిలబడేటట్టుగా చేసి వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న సొమ్మును మొదటగా మంచి ఆదాయం పొందేందుకు ఉపయోగించుకోవాలని అప్పుడే ఈ సంక్షేమ పథకాల లక్ష్యం నెరవేరుతుందని కలెక్టరు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలపరచటమే కాకుండా వారి రక్షణకు సంబంధించి ప్రతి సచివాలయంలోను ఒక మహిళా పోలీస్ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదంలో ఉన్న వారికి రక్షణ కల్పించేందుకు దిశ యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలుగు సంవత్సరం ప్రారంభంలో ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సంవత్సరం అంతా జిల్లాలోని అన్ని కుటుంబాలు సంక్షేమంతో మంచి ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని కలెక్టరు తెలిపారు. గ్రామాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్న రామేశ్వరం గ్రామ సర్పంచ్ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

**అన్ని వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాల లబ్ధి..**

అనపర్తి శాసనసభ్యులు డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాల అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా అత్యంత పారదర్శకంగా అర్హత ఉన్న ప్రతి పేదవానికి నేరుగా లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా కాపు సామాజిక వర్గంలో ఉన్న పేద మహిళలను గుర్తించి కాపునేస్తం పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించారన్నారు. అదేవిధంగా అగ్రవర్ణాలలో ఉన్న పేద మహిళలకు కూడా సంక్షేమ పథకాలు అందేలా చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని, రైతు భరోసా కింద రైతులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు పంట నష్టం కింద ఇన్సూరెన్స్ సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందన్నారు. రామేశ్వరం గ్రామంలో సుమారుగా 7 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

అనంతరం పెదపూడి మండలానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా మూడో విడతగా 1,438 సంఘాలకు రూ. 14.69 కోట్ల మెగా చెక్కును కలెక్టరు, ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు చేతుల మీద మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. రామేశ్వరం గ్రామంలో ఆసరా ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన రంగవల్లుల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పెదపూడి మండలం ఎంపీపీ కేతా తులసీ, జెడ్పీటీసీ సభ్యురాలు అడపా వెంకటలక్ష్మి, అనపర్తి ఎఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీరమణి, గ్రామ సర్పంచ్ కుటికలపూడి చిన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా

**విజయవాడ :** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ప్రకటనకూ, పరీక్షల నిర్వహణకూ మధ్య గడువు తక్కువగా ఉండటంతో విమర్శలు వచ్చాయి. ఏపీపీఎస్సీ ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 23 నుంచి 9 వరకూ మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉంది. దీంతో నోటిఫికేషన్ తర్వాత కేవలం 85 రోజుల గడువు ఇస్తూ ఏపీపీఎస్సీ తీసుకున్న నిర్ణయంపై విపక్షాలు మండిపడుతున్నాయి. అలాగే అభ్యర్థుల నుంచి కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది.

ఏపీలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేస్తూ ఏపీపీఎస్సీ ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 23 నుంచి 29 వరకు జరగాల్సిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల్ని జూన్ మొదటి వారానికి వాయిదా వేస్తూ ఏపీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 24 నుంచి మే 18 వరకూ సివిల్స్ పరీక్షల ఇంటర్వ్యూలు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీపీఎస్సీ తెలిపింది. తాజా షెడ్యూల్ ప్రకారం జూన్ 3 నుంచి 9 వరకూ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించబోతున్నారు. ఏపీపీఎస్సీ తాజా నిర్ణయంతో పరీక్షార్థులకు ఆ మేరకు ప్రిపేర్ అయ్యేందుకు తగిన సమయం లభించనుంది.




ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం కనీసం 3 నెలల సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కేవలం 85 రోజుల గడువు మాత్రమే ఇచ్చిన నేపథ్యంలో గడువు పెంచాలని ఏపీపీఎస్సీకి అభ్యర్థుల నుంచి పలు విజ్ఞాపనలు అందాయి. అదే సమయంలో నిన్న యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూల షెడ్యూల్ ప్రకటించింది. దీనికి ఏపీ నుంచి 25 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉంది. వారిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ మార్పులు చేసింది.

## భరత్ కుమార్ యాదవ్ కాల్పుల్లో గాయపడ్డ దిలీప్ మృతి



కడప జిల్లా పులివెందులలో ఇవాళ జరిగిన కాల్పుల్లో దిలీప్ అనే వ్యక్తి మృతి చెందాడు. దిలీప్ కు ఛాతీలో, తలపైనా బుల్లెట్లు దిగడంతో తీవ్రంగా గాయపడ్డాడు. భరత్ కుమార్ యాదవ్ అనే వ్యక్తికి, దిలీప్ కు ఉన్న ఆర్థిక వివాదాల నేపథ్యంలో పులివెందుల వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కాల్పులు జరిగాయి. భరత్ కుమార్ ఐదు రౌండ్ల కాల్పులు జరపగా... దిలీప్, మహబూబ్ బాషా గాయపడ్డారు. వీరిని పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దిలీప్ పరిస్థితి విషమంగా ఉండడంతో అతడిని కడప రిమ్స్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో వేంపల్లె వద్ద మృతి చెందాడు. దాంతో అంబులెన్స్ సిబ్బంది అతడిని వేంపల్లె ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. భరత్ కుమార్ యాదవ్ ఈ ఘటనలో లైసెన్స్‌డ్ తుపాకీ ఉపయోగించినట్టు తెలిసింది. వివేకా హత్య కేసులో ఏ2 నిందితుడు సునీల్ యాదవ్ కు భరత్ కుమార్ యాదవ్ బంధువేనని భావిస్తున్నారు. వివేకా హత్య కేసులో భరత్ కుమార్ యాదవ్ ను కూడా సీబీఐ అధికారులు ప్రశ్నించారు.

కాగా, ప్రస్తుతం దిలీప్ మృతదేహం వేంపల్లె ఆసుపత్రిలోనే ఉంది. కాసేపట్లో పులివెందుల తరలించనున్నారు. అటు, కాల్పులు జరిపిన భరత్ కుమార్ యాదవ్ ఘటన తర్వాత పరారయ్యాడు.

## డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ మాన్యువల్ బుక్లెట్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉన్న ఆరోగ్య మిత్రాలకు, సచివాలయం ఏఎన్ఎంలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలపై పూర్తి అవగాహన కల్పించే నిమిత్తం డా. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు రూపొందించిన డా. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ మాన్యువల్ బుక్లెట్లను మంగళవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జిల్లా ఆరోగ్యశ్రీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలో 620 మంది సచివాలయం ఏఎన్ఎంలకు, 82మంది ఆరోగ్యమిత్రలకు ఈ బుక్లెట్లను ఆరోగ్యశ్రీ టీం లీడర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. ఈ బుక్లెట్ ద్వారా ఏఎన్ఎం, ఆరోగ్యమిత్రాల యొక్క విధులు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు సమగ్రంగా వివరించడం జరిగిందన్నారు. ఈ బుక్లెట్ ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు.. క్షేత్ర సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. పి రాధాకృష్ణ, మేనేజర్ కె.నవీన్, ఆరోగ్యశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# డివిజన్ స్థాయిలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వయోవృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, తొలిదశలో కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు వీలుగా డివిజన్ స్థాయిలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ తెలిపారు. మంగళవారం ఆర్‌డీవో కార్యాలయ సమావేశ మందిరంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007, వయోవృద్ధుల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఆర్‌డీవో బీవీ రమణ మాట్లాడుతూ చాలా వరకు సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు అవకాశముంటుందని.. అందువల్ల ఆర్‌డీవో కార్యాలయంలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఇందులో వివిధ శాఖల అధికారులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు ఉంటారని, ఈ కేంద్రం ద్వారా వారంలో ఒకరోజు సేవలు అందించనున్నట్లు వివరించారు. వృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించనున్నట్లు ఆర్‌డీవో రమణ తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు మాట్లాడుతూ సమన్వయ శాఖల అధికారులతో కలిసి చట్ట పరంగా వృద్ధులకు ఉన్న హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘాలతో కలిసి పనిచేస్తూ సమాజంలో వృద్ధులు గౌరవప్రదంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించేందుకు అనువైన వాతావరణం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణరాజు మాట్లాడుతూ మనల్ని కని, పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులను బాగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రత్యేకంగా కౌన్సెలింగ్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నందుకు ఆర్‌డీవోకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ వృద్ధుల సంక్షేమానికి కృషిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వృద్ధులను హింసించే, ఇంటి నుంచి బయటకు గెంటేసే సంఘటనలను అప్పుడప్పుడు మనం చూస్తున్నామని.. ఈ జాడ్యం సమాజంలో వ్యాపించకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని స్పష్టం చేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్, 104 సేవలు, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు తదితరాలపై డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్ వివరించారు. అదే విధంగా హెల్ప్ఏజ్ ఇండియా ప్రతినిధి పి.శ్యామ్‌కుమార్.. తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమచట్టంలోని వివిధ సెక్షన్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డివిజన్ స్థాయి ట్రిబ్యునల్‌కు ఆర్‌డీవో ఛైర్‌పర్సన్‌గా ఉంటారని.. అదే విధంగా అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు జిల్లా కలెక్టర్ ఛైర్‌పర్సన్‌గా ఉంటారని

వివరించారు. అదే విధంగా మెయింటెనెన్స్ ఏర్పాట్లు, వృద్ధాశ్రమాల ఏర్పాటు, నిబంధనల ఉల్లంఘనలకు తీసుకునే చర్యలు, వయోవృద్ధులకు ఆరోగ్య మద్దతు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమం సందర్భంగా జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567 కరపత్రాన్ని అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం (పెద్దాపురం) ప్రెసిడెంట్ సూర్యనారాయణమూర్తి, డివిజనల్ ట్రిబ్యునల్ మెంబర్ ఆర్.రవిశంకర్ పట్నాయక్ తదితరులు హాజరయ్యారు.

# ఈడీ నుంచి కవితకు పిలుపు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ నుంచి మరోసారి పిలుపు అందింది. నేడు(మంగళవారం) ఢిల్లీ కార్యాలయానికి రావాలని లేఖ ద్వారా కోరింది. ఈడీ పిలుపుపై స్పందించిన కవిత.. ప్రతిగా తన లీగల్ అడ్వైజర్‌ను పంపించారు.

కాగా మార్చి 11న ఎమ్మెల్సీ కవితకు చెందిన ఫోన్‌ను ఈడీ అధికారులు సీజ్ చేయగా.. ఈనెల 21న ఎమ్మెల్సీ తన 9ఫోన్లను ఈడీకి అందజేశారు. అయితే సీజ్ చేసిన ఫోన్లను ఓపెన్ చేసేందుకు సాక్షిగా కవిత గానీ, ఆమె ప్రతినిధి గానీ రావాలని ఈడీ అధికారులు కోరారు. ఈ మేరకు లీగల్ అడ్వైజర్ సోమా భారత్‌కు ఆథరైజేషన్ ఇచ్చి తన ప్రతినిధిగా ఈడీ కార్యాలయానికి విచారణకు పంపినట్లు సమాచారం.

ఇదిలా ఉండగా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఇప్పటి వరకు మూడుసార్లు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈనెల 11,20,21 తేదీల్లో ఈడీ విచారణను ఎదుర్కొన్నారు.

## పార్వతీపురం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మునిసిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని మంగళవారం కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు కి సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు 2022 వ సంవత్సరం హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని,సబ్బులు,నూనెలు, దుస్తులు,చెప్పులు.ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేసి కార్డులు ఇవ్వాలని అన్నారు. పర్మినెంట్ వర్కర్స్ కి ఐదు డిఏలు రెండు సరెండర్ లీవ్ లు పిఆర్సి జిపిఎఫ్ అకౌంట్స్ హెల్త్ కార్డులు ఇవ్వాలని దుస్తులు ఇచ్చారు కుట్టు మజూరీలు ఇవ్వలేదని అవి కూడా ఇవ్వాలని చెప్పులు కూడా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సింహాచలం నాగవంశం శంకరరావు మామిడి శివ నాగవంశం మాధవరావు బి రాజేష్ ఎం శ్రీను మరియు కార్మికులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని గుర్తించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పంట నష్టాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. శతశాతం ఇ-క్రాప్,ఇ- కెవైసీ, పీఎం కిసాన్, వై యస్ ఆర్ యాప్ పనితీరు నమోదు చేయించాలని తెలిపారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులతో మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖలైన ఉద్యాన వన, పశు సంవత్సర్ధక, మత్స్య శాఖ, మైక్రో ఇరిగేషన్ శాఖ లలో అమలవుచున్న పథకాల పురోగతి పై కలెక్టరు సమీక్షించారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఇ కెవైసీ పూర్తి కాని ప్రాంతాలపై దృష్టి సారించి ఇకెవైసీ పూర్తిచేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు ప్రతి రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి, లక్ష్యాలు సమీక్షించాలని తెలిపారు. శత శాతం ఇ-క్రాప్, ఇ- కెవైసీ నమోదు చేయించాలని లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటీవల కాలంలో వర్షాలు తరుచుగా పడడం వల్ల పంట నష్టం జరిగిన ప్రాంతాలకు సంబంధిత అధికారులు వెళ్లి పంట నష్టాన్ని గుర్తించాలన్నారు. తరుచుగా పడుతున్న వర్షాలు కారణంగా సంబందించిన అధికారులు, సిబ్బంది సెలవులు పెట్టరాదని ఆదేశించారు. పంట నష్టం పై ప్రభుత్వం అందిస్తున్న నష్టం పరిహారం పై రైతులకు పూర్తి అవగాహన కల్పించి, రైతులు లాభం పొందే విధంగా చూడాలన్నారు. రైతులకు పంటలపై సూచనలు,సలహాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో రైతుభరోసా కేంద్రాలలో ఏర్పాటుచేస్తున్న కస్టమర్ హైరింగ్ సెంటర్లకు(సి హెచ్ సి ) అవసరమగు పరికరాలు అందించాలన్నారు. పశు సంవత్సర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో పాల ఉత్పత్తి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేయూత లబ్ధిదారులు పాల ఉత్పత్తి జంతువుల కొనుగోలు,ఇన్సూరెన్స్ పైన దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఉద్యానవన శాఖకు సంబంధించి జిల్లాలో ఆయిల్ ఫామ్స్, అరటి తోటలు పంట నష్టం, తదితర అంశాలు పై సమీక్షించారు. జిల్లాలో చేపలు పెంపకం, ఫిష్ దుకాణాలు ఏర్పాట్లు పై దృష్టి సారించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మత్స్య అధికారి వి.తిరుపతయ్య, జిల్లా మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారి ఎల్. శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఏ.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పండుగకు తరలిరండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 29న హైద్రాబాద్ లో నాంపల్లి గ్రౌండ్స్ లో జరగనున్న తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు అనకాపల్లి నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. పార్టీజెండా పండుగనూ గ్రామ గ్రామాన వాడ వాడలా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు. దివంగత నందమూరి తారక రామారావు ఆలోచలనలకు నిలువుటద్దం పసుపు జెండా అని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అనీ అన్నారు.ఈ రోజు అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అనకాపల్లి నియోజకవర్గం అంతటా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 40ఏళ్లుగా పేదల పక్షాన టీడీపీ జెండా నిలిచిందని అన్నారు.రానున్న ఎన్నికల్లో పసుపు జెండా ఎగరడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవారపు గణేష్, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్,కొణతాల శ్రీనివాసరావు, పచ్చికూరా రాము, పల్లెల నాగేశ్వర రావు, రొంగలి సూరిబాబు, పోలిన జగ్గారావు, ఆకుల నానాజీ, మళ్ళ శ్రీను, , ఆళ్ల జగన్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

### గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ 5న కార్మిక, కర్షక ఢిల్లీ పోరాట ప్రదర్శనలో నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించండని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ అనే గోడపత్రికను గ్రామ సేవకులతో కలిసి సోమవారం ఆయన అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు, కర్షకులు ( రైతులు), ప్రజల సమస్యలను మరింత జటిలం చేస్తుందన్నారు. కార్మికుల యొక్క కోర్కెలను ఆమోదించకుండా అత్యంత ధనవంతులైన ఆదానీ, అంబానీ వంటి వారి సేవలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. దేశ రాజ్యాంగం ప్రసాదించిన కనీస ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ అదేమని అడిగిన వారిని జైళ్ళకు పంపుతున్నారని అన్నారు. తన ప్రజావ్యతిరేక విధానాలకు ఎదురు తిరగకుండా చూసుకోవటానికి మతం పేరుతో ప్రజలను విడగొట్టి పరిపాలిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేకంగాను ప్రైవేట్, కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగానూ ఉందన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు బదులుగా ప్రజా అనుకూల విధానాల కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక పోరాట ప్రదర్శనలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు, వ్యవసాయ కూలీలతో సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. వీటితో పాటు కార్మికులను, యజమానులకు బానిసలుగా చేసే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్ లను పార్లమెంట్లో తన మంద బలంతో పాస్ చేసిందన్నారు. కార్మికుల నియామకాలు తొలగింపులను యాజమాన్యాలను ఇష్టారాజ్యం చేసిందన్నారు. సమ్మె యూనియన్ కనీస వేతనం, పని గంటలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ తదితర కార్మిక హక్కులపై దాడి చేస్తుందన్నారు. చాలా కాలం నుండి కోరుతున్న కనీస వేతనం 26,000 కనీస పెన్షన్ 10,000 ఒప్పంద, పొరుగు సేవల టైం స్కేల్, రోజువారి గౌరవ వేతనం తదితర కార్మికుల సమస్యలపై ఈ పోరాటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవకుల సంఘం నాయకులు లోచల కృష్ణారావు, సంఘం కార్యదర్శి .కిల్లో లైకోన్, బొబ్బిలి కృష్ణ, కుడుముల రమణబాబు, గేమ్మెలి సుందర్రావు, సిహెచ్ కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృత బాధిత కుటుంబానికి బీమా చెక్ అందజేత ఏపీజీవీబీ అధికారులకు గిరిజనుల ప్రశంసలు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** మండలంలోని బస్ కి పంచాయతీ రంగిని గూడ గ్రామానికి చెందిన సమర్ధి సుశీల కు సోమవారం అరకు లోయ గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వినోద్, ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, సీవోలు మురళీమోహన్, సతీష్ రెండు లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ చెక్కును అందజేశారు. ఇక విశేషమేమిటంటే పీఎం జేజే వై బీమా చెక్కు రెండు లక్షల రూపాయలు తమకు వస్తుందని ఆ కుటుంబానికి తెలియదు. బ్యాంకు అధికారులే వివో ప్రభుదాస్, వాలంటీర్ ఎస్ సహదేవ్ ద్వారా సమర్థ సుశీలకు పీఎం జేజే వై భీమ రెండు లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలియజేశారు. ఏపీజీవీబీ బ్యాంకు లో ఖాతాదారుడుగా ఉన్న సమర్ధి ధనుర్ జైకు ఎకౌంటు ప్రారంభంలోనే ఏపీజీవీబీ అధికారులు పీఎం జేజేవై భీమా నమోదు చేశారు. ఈ విషయం ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు తెలియదు. అయితే దురదృష్టవశాత్తు ఏడాది క్రితం సమర్ధి ధనుర్ జై అనారోగ్యంతో మృతి చెందారు. ఇదిలా ఉండగా ఇటీవల ధనుర్ జై భార్య సమర్ధి సుశీలకు పి ఎం జె జె వై భీమ రెండు లక్షల రూపాయలు మంజూరు అయింది. దీంతో ఏపీజీవీబీ మేనేజర్ వినోద్ తమ సిబ్బందినీ రంగినగుడు గ్రామానికి పంపించి సమాచారం అందించి బ్యాంకుకు పిలిపించి రెండు లక్షల రూపాయలు చెక్కును సమర్ధి సుశీల కు స్వయంగా అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో, అప్పుల బాధలతో సతమతమవుతూ కుటుంబ పోషణ కోసం అష్ట కష్టాలు పడుతున్న సమర్ధ సుశీలకు ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా అదృష్టం వరించిందని చెప్పక తప్పదని పలువురు అంటున్నారు. కా గా అరకులోయ ఏపీజీవీబీ మేనేజర్ వినోద్, ఇతర సిబ్బంది పనితీరుపై గిరిజనులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నిర్లక్ష్యంతో వ్యవహరించకుండా విధి నిర్వహణ తమ బాధ్యతగా భావించి ఓ పేద కుటుంబానికి భీమా వచ్చిందని తెలియకపోయినా స్వయంగా తెలియజేశారు.

## బొజ్జన్న కొండ రహదారికి మహర్దశ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి -ఆనందపురం నేషనల్ హైవే నుండి బొజ్జన్న కొండ బౌద్ధారామానికి కలిపే రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. పలు పర్యాయాలు ప్రజలు , పర్యాటకు ల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ రోడ్డు అభివృద్ధి పై అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పార్లమెంట్ అభివృద్ధి నిధులు ఎంపీ నిధుల నుండి బీట్ రోడ్ నిర్మాణం కొరకు 40 లక్షలు మంజూరు చేశారు. వచ్చేవారం నుండి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా వాకింగ్ ట్రాక్, పచ్చదనము, ఏర్పాటు చేయడము జరుగుతుంది అని తెలిపారు. దీనితో ఈబొజ్జన్న కొండ రోడ్డు అదనపు హంగూలు తో తీర్చిదిద్ది పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచుతుందని ఎంపి వెల్లడించారు. పై అభివృద్ధి పనులకు సహకరించిన మంత్రి గుడివాడ అమర్నాథ్ ,అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి కి ప్రత్యేక ధన్యవాదాలు ఎంపీ తెలియజేశారు.

## శ్రమదానంతో రోడ్డు నిర్మాణం చేస్తున్న ఆదివాసి గిరిజనులు

### గత 15 రోజులు గా రోడ్డు పనులు ప్రారంభం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామం జీలుగులోవ లో 10 కుటుంబాలు. మాడుగుల నియోజకవర్గం అవురువాడ పంచాయతీ కొండ శిఖర గ్రామమైన పశువులు బంద గ్రామంలో7 కుటుంబాల వారు 38 మంది జనాభా కలిగిన కొందు ఆదివాసి గిరిజనులు కొండ శిఖర్ గ్రామం పై జీవనం సాగిస్తున్నారు. అనారోగ్యం వస్తే డోలు కట్టుకొని రోడ్డు మార్గానికి వెళ్లి రెండు రోజుల సమయం పడుతుంది. బైకు రాకపోకల కోసం రోడ్డు ఏర్పాటు చేసుకుంటే మంచిదని గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసుకొని తీర్మానం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ కు మాకు ఉపాధి హామీ కార్డులు ఇవ్వండి రోడ్డు పనులు చేసుకుంటామని అనేకసార్లు వేడుకున్న స్వయాన నర్సీపట్నం ఆర్డిఓ గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ కార్డులు ఇస్తామని చెప్పారని కార్డులు ఇచ్చినట్టు రిపోర్టులో రాసుకున్నారు తప్ప మా చేతికి ఉపాధి హామీ కార్డులు తమకు రాలేదని తెలిపారు.సొంతంగా గత 15 రోజుల నుండి శ్రమదానంతో రోడ్డు నిర్మాణం చేసుకుంటున్నామని గిరిజన ఉత్సవాల పేరు మీద టూరిజం అభివృద్ధి పేరు మీద కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారే తప్ప మా గిరిజన గ్రామాలకు కనీసం నడవడానికి దారి లేదన్నారు.ఈ మధ్యకాలంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారు గర్భిణీ స్త్రీలు డోలిలో తీసుకురావడానికి వీల్లేదని మండల అధికారి బృందం తమ గ్రామాన్ని సందర్శించారు. కొర్ర సంధ్య( 20) గర్భిణీ స్త్రీ వారి అమ్మగారు ఊరైన ఎదురిపల్లి వెళ్ళిపోయింది. రోడ్డు మార్గం దగ్గర ఉందని కానీ మా గ్రామంలో అనారోగ్యం వచ్చిన ఇతర నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలంటే శనివారం సంతనాడు మాత్రమే వెళ్ళాలని మిగతా సమయాల్లో వెళ్లాలంటే కనీసం 15 కిలోమీటర్లు కాలి నడకన కొత్తకోట చేరుకోవాల్సిన పరిస్థితి గ్రామస్థులు అంతా కలిపి బైక్ వచ్చేటట్టుగా మూడు నెలల్లోపు రోడ్డు నిర్మాణం చేసుకోవాలని మా గ్రామస్తులు తీర్మానం చేసాం అన్నారు.ఇప్పటికైనా అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారు మా గ్రామానికి ఉపాధి పథకం ద్వారా రోడ్డు మంజూరు చేయాలని మాకు ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ని వేడుకుంటున్నామన్నారు .

గ్రామస్తులు కొర్ర గాసాన్న. కొర్ర బాలరాజు. సేదరి కామేషు. సేదర్ రాజబాబు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇచ్చిన హామీలను 24 గంటల వ్యవధిలోపలనే నెరవేర్చి జమ్మిడివలస గ్రామ ప్రజల ప్రధాన సమస్యలు ఎమ్మెల్యే అలజంగి జోగారావుపరిస్కారం చేసారు.పార్వతీపురం మండలం, జమదాల సచివాలయం, జమ్మిడవలస గ్రామంలో ఆదివారం నాడు చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు దృష్టికి గ్రామ ప్రజలు పలు సమస్యలను తీసుకురాగా 24 గంటల వ్యవధి లోపలనే ఆయా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడం జరిగినది. సమస్యలలో ప్రధానంగా గ్రామంలో రెండు చేతి పంపు బోర్లు పనిచేయడం లేదని చెప్పగా వెంటనే సంబంధిత అధికారులతో మాటలాడి సోమవారం ఉదయాన్నే వాటిని బాగు చేయించి ప్రజలకు మంచి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగినది. అలానే గ్రామ ప్రజలంతా తమ గ్రామానికి రచ్చబండ కావాలని కోరిన 24 గంటల లోపలనే గ్రామం నడిబొడ్డున రచ్చబండ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేయడంతో పాటుగా సోమవారం నాడు స్వయానా ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభం చేయించడం జరిగింది.

తమ గ్రామ సమస్యలను చెప్పిన కొన్ని గంటల వ్యవధిలోపలనే వాటిని పరిష్కరించిన ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు అంతా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, గ్రామ సర్పంచ్ జీ రాజు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, భీమవరం కృష్ణమూర్తి, వి గురు రాజు, గ్రామ నాయకులు నల్లం నాయుడు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఆదివాసి న్యాయ పోరాట నిరాహార దీక్ష జయప్రదం చేయండి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో ఈనెల23. 24వ తేదీన బోయ బెంతు ఒరియా బీసీ. ఏ .కులస్తులకు గిరిజన జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీ తీర్మానం గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టినందుకు గిరిజన ప్రజానీకానికి అన్యాయం జరుగుతుంది. వైసిపి పార్టీ మొదటి నుంచి గిరిజనులకు వ్యతిరేకము గిరిజన హక్కులు చట్టాలు తుంగలో తొక్కుతుంది వైసిపి పార్టీ గిరిజనులకు అనేక రకాలుగామోసం చేస్తుంది వైసిపి గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు దీని మీద ఆలోచించండి దీనికి నిరసనగా లిఏపీ ఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి ఆధ్వర్యంలో డుంబ్రిగూడ మండల కేంద్రము భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము వద్ద రేపు అనగా తేదీ29.03.2023న ఉదయము 10:00 నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు ఆదివాసి న్యాయ పోరాట నిరాహార దీక్ష జరుగుతుంది కావున కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి గిరిజన పౌరుడు వివిధ రాజకీయ పార్టీ నాయకులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వివిధ ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ఈ దీక్షకు పాల్గొని మద్దతు ఇచ్చి జయప్రదం చేయగలరని కోరుచున్నాము ఈ దీక్ష కార్యక్రమం చేపట్టడానికి డుంబ్రిగూడ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గౌరవ సంతోష్ కుమార్ గారికి అనుమతి కూడా కోరడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఏపీసిసి డెలిగేట్ మెంబర్ పి చిన్నస్వామి డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు గొల్లూరి దయనిది ఉపాధ్యక్షుడు బాకర్ సులోచన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లూరి మదునూరావు ముత్తంగి భాస్కరరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ బాటిల్స్‌లో నీరు తాగుతున్నారా



ఇంతకు ముందైతే బిందెలు, కుండల వంటి వాటిల్లో నీటిని స్టోర్ చేసుకునేవారు. వాటిని గ్లాసులు, చెంబుల్లో తీసి తాగేవారు. కానీ, రాను రాను వాటర్ బాటిల్స్ వాడడం మొదలు పెట్టారు. వీటిని ఈజీగా వాడేందుకు వీలుగా ఉండడం వల్ల అంతా వీటినే వాడతున్నారు. వీటి వినియోగం చూసి చాలా కంపెనీలు కూడా వీటిని స్పిల్ ప్రూఫ్, ఈజీ టూ హ్యాండిల్ వంటి సౌలభ్యాలతో వీటిని తయారు చేస్తున్నారు. అందుకే, వీటిని వాడేందుకు చాలా మంది ఇష్టపడుతున్నారు.

**వాడినప్పుడు..** నీరు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేటెడ్‌గా ఉండాలని చెబుతారు. నేడు చాలా మంది ఉద్యోగాల పేరిట బయటికి వెళ్ళడం, చదువు కోసం స్కూల్స్, కాలేజీలకి వెళ్ళడం, పని మీద బయటికి వెళ్ళడం చేస్తుంటారు. అలాంటి వారు వారికి సౌకర్యంగా ఉండేందుకు వాటర్ బాటిల్స్‌ని యూజ్ చేస్తారు.

**సౌకర్యంగా ఉండడంతో..** ఇంట్లోనూ వాటర్ బాటిల్స్‌నే ఎక్కువగా వాడతారు. అలాంటి వారు వాటిని వాడే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. లేకపోతే అందులోని బ్యాక్టీరియా ఆరోగ్య సమస్యలకి కారణమవుతుందని సూచిస్తున్నారు.

**క్లీన్ చేయకపోతే బ్యాక్టీరియా..** సాధారణంగా రెగ్యులర్‌గా వాడే వాటర్ బాటిల్స్‌ని రోజుకి ఓ సారైనా క్లీన్ చేయాలని చెబుతున్నారు. లేకపోతే ఇందులో బాసిల్లస్ వంటి బ్యాక్టీరియా ఫామ్ అవుతుందని.. ఇవన్నీ కూడా జీర్ణ సమస్యలని కలిగిస్తాయని చెబుతున్నారు.

**ఇన్ఫెక్షన్లు కూడా..** వాటర్ బాటిల్స్‌ని క్లీన్ చేయకపోతే బాసిల్లస్ గట్ సమస్యల్ని కలిగించి ఇన్ఫెక్షన్లకి కారణమవుతుంది. అది సగటున 20.8 మిలియన్లుగా ఉంటుందని.. ఇది ఇంట్లోని వస్తువులపై కంటే ఎక్కువగా మరీ దారుణంగా టాయిలెట్ సీటు కంటే ఎక్కువగా ఉంటుందని చెబుతున్నా. కంప్యూటర్ మౌస్‌పై కూడా ఇంతలా బ్యాక్టీరియా ఉండదని చెబుతున్నారు.

**ఏం చేయాలంటే..** ఇన్ని సమస్యలు తీసుకొచ్చే వాటర్ బాటిల్స్‌ని శుభ్రంగా క్లీన్ చేయాలని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా రోజుకి ఒకసారి మామూలుగా.. వారానికి ఓ సారైనా డీప్ క్లీన్ చేయాలని చెబుతున్నారు. మీకు హెల్త్ సరిగ్గా లేకుండా కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తే వాటర్ బాటిల్స్ ఎలా ఉన్నాయో ఓ సారి చెక్ చేసి వాటిని క్లీన్ చేయాలని సూచిస్తున్నారు.

# కీటో డైట్ ఫాలో అవుతున్నారా..?



ఈ రోజుల్లో చాలా మంది బరువు తగ్గడానికి చాలా మంది కీటో డైట్ ఫాలో అవుతున్నారు. అతి తక్కువ కార్బోహైడ్రేట్స్, అధికంగా ప్రోటీన్లు, హై ఫ్యాట్ తీసుకోవటమే కీటో డైట్ విధానం. కీటో డైట్‌లో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉంటాయి, శరీరం తనకు అవసరమైన శక్తిని కొవ్వు నుంచి తీసుకుంటుంది. వాస్తవానికి, కీటోజెనిక్ డైట్ బరువు తగ్గడానికే కాదు, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. కీటోజెనిక్ డైట్ ఫాలో కావడం వల్ల డయాబెటిస్, క్యాన్సర్, స్ట్రోక్, అల్జీమర్స్ వంటి ప్రమాదకర సమస్యల ముప్పు తగ్గుతుందని అధ్యయనాలు తెలిపాయి. అయితే, కీటోజెనిక్ డైట్ ఫాలో అయ్యేవారికి.. దీర్ఘ కాలిక హృదయ సంబంధ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపింది.

**కీటో డైట్ ఎలా పని చేస్తుంది?** కీటో డైట్‌లో శరీరానికి అవసరమయ్యే రోజువారీ కెలోరీ విలువలో 70 నుంచి 80 శాతం కొవ్వు పదార్థాల నుంచి, 20 శాతం ప్రోటీన్ల నుంచి మిగిలిన 5 శాతం కార్బోహైడ్రేట్ల నుంచి లభిస్తాయి. మన శరీరం పనిచేయడానికి గ్లూకోజ్ అవసరం. ఈ గ్లూకోజ్ మనం తినే ఆహార పదార్థాల్లో ఉండే కార్బొహైడ్రేట్ల నుంచి లభిస్తుంది. ఫలితంగా శరీరానికి శక్తి లభిస్తుంది. అయితే, కోటో డైట్‌లో శరీరం గ్లూకోజ్‌ను కాకుండా కొవ్వును ఇంధనంగా ఉపయోగించుకుంటుంది.

కార్బోహైడ్రేట్లను తీసుకోవటం మానేయటం వలన కొన్ని రకాల విటమిన్లు, పోలీ ఫెనాల్స్, ఫైబర్ శరీరానికి లభించవు. గుండె పనితీరుకు, ఆరోగ్యానికి ఆ పోషకాలు చాలా ముఖ్యం. పైగా కార్బోహైడ్రేట్లను తీసుకోకపోవటం వల్ల.. కొవ్వు మాత్రమే కాకుండా కండరాలు కూడా కరిగిపోతాయి.

కీటో డైట్‌ని పాటించే వారు కొవ్వు ఎక్కువగా ఉండే మాంసం, చేపలు, నూనె పదార్థాలు, చీజ్, తక్కువ కార్బొహైడ్రేట్లు ఉండే కూరగాయలు ఎక్కువగా తీసుకుంటారు. బ్రెడ్, పాస్తా, వరి అన్నం, ధాన్యాలు, పండ్లు, బంగాళాదుంప వంటి పిండి పదార్థాలు ఎక్కువగా ఉన్న వాటిని తక్కువగా తింటుంటారు. వీటి కారణంగా.. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ధమనులలో పేరుకుపోయి.. గుండె, మెదడుకు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది.

**కీటో గుండె ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?** దాదాపు 12 సంవత్సరాలు.. కీటో ఆహారం తీసుకునే వారికి.. స్ట్రోక్, గుండె పోటు, పరిధీయ ధమనుల వ్యాధులు, గుండె సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఎక్కువ అవుతుందని అధ్యయనం స్పషం చేసింది. కీటోజెనిక్ డైట్‌లో మాసం, సంతృప్త కొవ్వులు ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. దీని కారణంగా కొలెస్ట్రాల్, ఇన్ఫ్లమేషన్, ఒత్తిడి పెరుగుతుంది. దీనిలో తక్కువ కార్బ్, అధిక కొవ్వు , ఫైబర్ తక్కువగా ఉంటుంది. ఇవి మైక్రోబయోమ్‌ను ప్రభావితం చేస్తాయి, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి, దీంతో గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది.

# ఇలా చేస్తే ద్రాక్ష పండ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి



ద్రాక్ష పండ్లని చాలా మంది ఇష్టంగా తింటారు. ఇవి తీసుకొచ్చాక మిగతా పండ్ల కంటే త్వరగా పాడవుతాయి. వీటిని ఎక్కువ రోజులు తాజాగా ఉంచాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. వాటిని ఎలా స్టోర్ చేయాలో తెలిసి ఉండాలి.

**కొనేటప్పుడు..** ఎండాకాలంలో ఎంతగా పండ్లు తింటే అంత మంచిది. దీని వల్ల డీహైడ్రేట్ అవ్వకుండా ఉంటాం. కాబట్టి రెగ్యులర్‌గా పండ్లు తినండి. ఇక మీరు తీసుకునే పండ్లలో వాటర్ కంటెంట్ ఉన్న పండ్లు కూడా ఉండేలా చూసుకోండి. అలాంటి వాటిలో ద్రాక్ష పండ్లు కూడా ఒకటి. వీటిని కొనేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వెంటనే తినేస్తాం కదా అని పండ్లు మెత్తగా ఉన్నా కూడా తీసుకోవద్దు. పండ్లు కాస్తా గట్టిగా చూడగానే తాజాగా ఉండాలి. అదే విధంగా, అక్కడక్కడ ఒక్కో పండు పాడైపోయి, నీరు కారుతూ ముడుచుకున్నట్లు ఉంటే వాటిని కూడా తీసుకోవద్దు.

**ఇంటికి తీసుకొచ్చాక..** ముందుగా పండ్లని బాగా కడగండి. వాటిని అలానే బయట ఉంచకుండా.. కడిగిన నీరు ఆరిపోయే వరకూ పొడిగా చేసి ఫ్రిజ్‌లో క్రిస్పర్ డ్రాయర్‌లో వెంటిలేషన్ ఉండే కంటెయినర్‌లో పెట్టి స్టోర్ చేయండి. గాలి తగలకుండా ఉంటే పాడైపోతాయి. కాబట్టి గాలి తగిలేలా చూసుకోండి. ఒకవేళ అలాంటి కంటెయినర్ లేకపోతే గాలి తగిలే ఓ బ్యాగ్‌లో వేసి పెట్టండి.

**తడి ఆరాకే..** అయితే, పండ్లు స్టోర్ చేసేటప్పుడు అవి పూర్తిగా తడి ఆరాకే స్టోర్ చేయాలని గుర్తుపెట్టుకోండి. లేకపోతే అందులో ఏమాత్రం తేమ ఉన్నా త్వరగా పండ్లు పాడైపోతాయి.

**ద్రాక్ష అయినా ఓకే..** అయితే, మనకి రెండు రకాల ద్రాక్ష పండ్లు దొరుకుతాయి. ఏ ద్రాక్ష అయినా ఇలానే స్టోర్ చేయాలని గుర్తుపెట్టుకోండి. ఇలా చేయడం వల్ల ద్రాక్ష పండ్లని వారం కంటే ఎక్కువ రోజులు స్టోర్ చేసుకోవచ్చు. వీటితో జ్యూస్, ఐస్‌క్రీమ్స్, డెసర్ట్స్ ఇలా ఏవైనా చేసుకుని తిని వాటి రుచిని ఆస్వాదించొచ్చు.

# పిస్తాపప్పులను ఎక్కువగా తింటే కలిగే ఆరోగ్య సమస్యలు



మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి పండ్లు, విత్తనాలు, కూరగాయలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి పోషక విలువలతో కూడి ఉండడమే అందుకు కారణం. అయితే వీటిని పరిమితంగా..

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈక్రమంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి పండ్లు, విత్తనాలు, కూరగాయలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి పోషక విలువలతో కూడి ఉండడమే అందుకు కారణం. అయితే వీటిని పరిమితంగా తీసుకున్నప్పుడే సానుకూలమైన ఫలితాలు ఉంటాయి. కానీ మితిమీరిన పరిమాణంలో తీసుకుంటే ఎన్నో ఆరోగ్య సమస్యలకు కూడా కారణం కాగలవు. ఇక ఎన్నో రకాల పోషక విలువలున్న గింజలలో పిస్తా పప్పులు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఉపకరిస్తాయి. పిస్తాపప్పులు బట్టరీ ఫ్లేవర్‌ను కలిగి ఉండడం వల్ల వీటిని తినేందుకు మనం ఎంతగానో ఇష్టపడుతుంటాం. చాక్లెట్లు, ఐస్ క్రీం, క్యాండీ, డెజర్ట్స్ తదితర ఆహారపదార్థాలలో విరివిగా ఉపయోగించే పిస్తాపప్పులలో.. అనేక రకాల విటమిన్లు, ప్రోటీన్, ఫైబర్, కాపర్, ఫాస్పరస్ పుష్కలంగా ఉంటాయి. ఇలా పోషక విలువలను పుష్కలంగా కలిగి ఉండే పిస్తాపప్పులు బరువు తగ్గడానికి, గుండె, ప్రేగుల పనితీరును మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. అయితే పిస్తాపప్పులను మరీ ఎక్కువగా తినడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రక్తంపై అధిక ప్రభావం పడి శరీరంలో అనేక సమస్యలకు దారితీస్తుంది.

**పిస్తాపప్పును అధికమోతాదులో తింటే కలిగే ఆరోగ్య సమస్యలివే..** అధిక రక్తపోటు: పిస్తాపప్పులు ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది. అదనంగా తలనొప్పి, అస్పష్టమైన దృష్టి, గందరగోళం, మూర్ఛ వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఇక సాల్టెడ్ పిస్తాపప్పులు తీసుకోవడం వల్ల కూడా రక్తంలో సోడియం స్థాయి పెరుగుతుంది. ఫలితంగా హైపర్‌టెన్షన్‌తో సహా వివిధ హృదయ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం పెరుగుతుంది

**బరువు పెరగడం:** పిస్తాపప్పులను చాలా సులభంగా తినగలిగే గింజలుగా చాలా మంది అనుకుంటారు. వీటిని తినడం వల్ల శరీరానికి పోషకాలు అందడమే కానీ ఎలాంటి దుష్ప్రభావాలు ఉండబోవని భావిస్తుంటారు. అయితే రోజువారీ పిస్తాపప్పులను తినడం వల్ల కూడా బరువు పెరిగే ప్రమాదం ఉంది. వీటిలోని పోషకాలు కొంత కాలం తర్వాత శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపించే అవకాశం ఉంది. తద్వారా బరువు పెరగడానికి కూడా అవకాశాలు ఉన్నాయి.

**కిడ్నీ స్టోన్స్:** ఎక్కువగా పిస్తాపప్పులను తినడం వల్ల ఇందులో ఉండే ఆక్సలేట్స్, మెథియోనిన్ విడుదల పెరుగుతుంది. ఫలితంగా శరీరంలో పొటాషియం అక్సలేట్లు, కాల్షియం అక్సలేట్లుగా ఏర్పడతాయి. అదే సమయంలో అవి మెథియోనిన్ సిస్టీన్‌గా మారవచ్చు. సిస్టీన్ మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పడటానికి కారణమయ్యే కారకాలలో ఒకటి.

**అలెర్జీ:** ట్రీ నట్ ఎలర్జీ ఉన్నవారు పిస్తా తినడం మానుకోవాలి. ట్రీ నట్స్ అలెర్జీ వల్ల వాంతులు, మింగడంలో ఇబ్బంది, నోటిలో దురద, నాసికా రద్దీ, తిమ్మిర్లు మరియు వికారం, వంటి దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉంది.

అందువల్ల పిస్తాపప్పులను తినేవారు తగినంత మొత్తంలోనే తినాలి. మితిమీరిన పరిమాణంలో తీసుకుంటే అమృతం కూడా విషం కాగలదు కాబట్టి ఆహారం విషయంలో తగు జాగ్రత్తలను పాటించడం తప్పనిసరి.

# ఆవాలను అతిగా వినియోగిస్తున్నారా?



మన దేశంలో ఆవాలు వినియోగించని వారు ఉండరు. ప్రతి వంటింట్లో ఆవాలు తప్పనిసరిగా ఉంటాయి. ఇది లేకుండా భారతీయ వంటకాల రుచి అసంపూర్ణంగా ఉంటుంది. అద్భుతమైన రుచి, ఔషధ గుణాలు, ఆరోగ్య ప్రయోజనాల కారణంగా.. ఆవాలను ప్రజలు వివిధ మార్గాల్లో వినియోగిస్తారు. పేస్ట్ రూపంలోనో, నూనె రూపంలోనో వినియోగిస్తారు. అయితే, ఆవపిండిలో ఐరన్, మెగ్నీషియం, జింక్, ఫాస్పరస్, క్యాల్షియం వంటి ముఖ్యమైన మినరల్స్ పుష్కలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలంగా పేర్కొంటారు. అంతేకాదు.. యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఆవాలు తీసుకోవడం వల్ల కండరాలు, ఆర్థరైటిస్ నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది.

**ఆవాల దుష్ప్రభావాలు..** ఆవాలు అనేక వ్యాధులను నయం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, వీటిని అధికంగా తీసుకోవడం వల్ల అనేక శారీరక సమస్యలు కూడా తలెత్తుతాయి. ఆవపిండిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంపై ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో తెలుసుకుందాం.

1. అలెర్జీలు: ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం.. ప్రతి సంవత్సరం సుమారు 30,000 మంది అమెరికన్లు తీవ్రమైన ఆహార అలెర్జీల కారణంగా ఆసుపత్రి పాలవుతున్నారు. వీరిలో సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆవపిండి అలెర్జీ అత్యంత తీవ్రమైన అలెర్జీలలో ఒకటిగా పరిగణించబడుతుందని వైద్యులు అంటున్నారు. ఎందుకంటే దీన్ని తినడం వల్ల హిస్టమిన్ పెరిగి అనాఫిలాక్టిక్ షాక్ కూడా వస్తుంది.

**ఆవాలు అలెర్జీ..** 1. చర్మంపై దద్దుర్లు. 2. ఊపిరి ఆడకపోవడం, గురక. 3. తల తిరగడం. 4. వికారం, వాంతులు. 5. ముఖం, కళ్ళు, గొంతు వాపు.

2. గుండె జబ్బులు: ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఆవాల నూనెలో అధిక స్థాయి ఎరూసిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఆవపిండిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మయోకార్డియల్ లిపిడోసిస్ పరిస్థితికి దారితీయవచ్చు. దీనిలో ట్రైగ్లిజరైడ్స్ ఏర్పడటం వలన గుండె కండరాల మయోకార్డియల్ ఫైబర్‌లలో ఫైబ్రోటిక్ మచ్చలు ఏర్పడతాయి. ఈ సమస్య వల్ల గుండె కండరాలు భారీగా దెబ్బతింటాయని, గుండె ఆగిపోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

3. ఊపిరితిత్తుల క్యాన్సర్: ఆవనూనెలో ఉండే ఎరుసిక్ యాసిడ్ ఊపిరితిత్తుల సమస్యలను కూడా కలిగిస్తుంది. ఆవాలు శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. ఆవాల నూనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణం కావచ్చు. ఇది ప్రమాదకరమైన వ్యాధి.

4. ప్రెగ్నెన్సీలో కష్టాలు: ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. గర్భిణీ స్త్రీలు ఆవాల నూనె, నల్ల ఆవాలు ఎక్కువగా తీసుకోవడం మానుకోవాలి. ఎందుకంటే అవి కొన్ని రసాయన సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇవి పిల్లలకి హాని చేస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం.. ఆవాలలో ఉండే రసాయనాలు గర్భస్రావానికి కారణం అవుతుంది.

# ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే కలిగే నష్టాలు



ఉదయాన్నే తినే బ్రేక్‌ఫాస్ట్ ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. సాధారణంగా చాలా మంది ఉదయం బిజీ కారణంగా బ్రేక్‌ఫాస్ట్ మానేస్తారు, ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. రోజంతా పని చేయడానికి మీ శరీరానికి తగినంత శక్తి అవసరం, ఈ శక్తి కోసం బ్రేక్‌ఫాస్ట్ సరైనది. రాత్రి భోజనం తర్వాత మనం ఏమీ తినము, కాబట్టి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పోషకాలతో నిండి ఉండాలి. రోజు మొత్తం మీరు వినియోగించే శక్తిలో బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి, 25 శాతం బ్రేక్‌ఫాస్ట్ ద్వారానే లభిస్తుంది. ఇది మీ శరీరంలో శక్తి స్థాయిని పెంచుతుంది.

ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపు వల్ల కడుపులో ఉత్పత్తి అయ్యే జీర్ణ రసాలు యాసిడ్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తాయి. యాసిడ్ మన పేగులను దెబ్బతీయడమే కాకుండా, మనల్ని బలహీనపరుస్తుంది. మెదడు , నాడీ వ్యవస్థ వివిధ విధులను నిర్వహించడానికి ఆహారం అవసరం. మీరు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తీసుకోకపోతే, అది జీవక్రియను కూడా ప్రభావితం చేస్తుంది. పోషకాలున్న బ్రేక్‌ఫాస్ట్ సరైన పరిమాణంలో తీసుకోకపోతే, శరీరం బలహీనంగా మారుతుంది. రోజంతా పని చేయడం కష్టం అవుతుంది.

బ్రేక్‌ఫాస్ట్ మంచి పరిమాణంలో తీసుకోవాలి. తాజా పోషక పదార్థాలతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే బ్రేక్‌ఫాస్ట్ మంచిది. మిమ్మల్ని ఎక్కువసేపు పని చేసేలా ఉంచుతుంది. బ్రేక్‌ఫాస్ట్ తీసుకోకపోవడం వల్ల శరీరంలో క్యాలరీలు పేరుకుపోయి ఊబకాయం సమస్య ఏర్పడుతుంది.

**బ్రేక్‌ఫాస్ట్ ప్రయోజనాలు:**

ఉదయం ఆకలిగా అనిపించినా, లేకపోయినా బ్రేక్‌ఫాస్ట్ మానేయకూడదు. ఉదయం ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వల్ల రోజంతా ఫిట్‌గా ఉంటుంది.

బ్రేక్‌ఫాస్ట్ మీ గుండె ఆరోగ్యానికి కూడా మంచిది , మీరు ఎక్కువ కాలం జీవించేలా చేస్తుంది.

బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం ద్వారా, మీరు రోజంతా అనారోగ్యకరమైన వాటిని తినడం నుండి రక్షించబడతారు.

శరీరానికి శక్తిని ఇవ్వడానికి , మరింత ఫిట్‌గా ఉండటానికి బ్రేక్‌ఫాస్ట్ చాలా అవసరం.

ఇది మీ జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

బ్రేక్ ఫాస్ట్ చేయకపోవడం వల్ల కలిగే నష్టాలు:

రక్తంలో చక్కెర స్థాయి ప్రభావితమవుతుంది.

రక్తంలో గ్లూకోజ్ లోపం ఉంటే, దీనిని హైపోగ్లైసీమియా అంటారు. దీంతో భయం, చిరాకు, బలహీనత, తలనొప్పి, వణుకు, వణుకు, మైకం, విపరీతమైన చెమట, జలదరింపు మొదలైన వాటికి కారణమవుతుంది.

ఆకలిగా ఉన్నప్పుడల్లా కడుపులో యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. బ్రేక్‌ఫాస్ట్ తీసుకోకపోతే, ఈ యాసిడ్ కడుపులో పేగులను దెబ్బతీస్తుంది.

మధుమేహం , ఊబకాయం పెరిగే ప్రమాదం ఉంది. దీనివల్ల రక్తపోటు, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు కూడా పెరుగుతాయి.

కార్టిసాల్ స్థాయిని పెంచుతుంది.

## 30న రామనారాయణంలో సీతారామకళ్యాణం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈనెల 30వ తేదీన శ్రీరామనవమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎన్సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 30వ తేదీ ఉదయం 6:30 కు సీతారాములకు పంచామృత అభిషేకాలు ఉదయం 11 గంటలకు రామతారక మంత్ర హోమం ,సాయంత్రం ఐదు గంటలకు వైఖానస ఆగమ అనుసారముగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు .31వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం, సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు ఊంజల్ సేవ జరుగుతాయని పేర్కొన్నారు.భక్తులందరూ శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైఖానస ఆగమానుసారముగా తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం వేద పండితులు ,విద్యార్థుల నడుమ వేద పఠనంతో నిర్వహిస్తున్నామని ,విశాఖపట్నంలోని వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు గోపి నంబాళ శేషాచార్యులు వ్యాఖ్యానంతో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం జరగనుందని పేర్కొన్నారు .ఎన్సిఎస్ మల్టీప్లెక్స్ ఎదురుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ,ఎన్ సి ఎస్ సినిమా థియేటర్ నుండి ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని ,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ రామారావు మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పి.శ్రీనివాసస్వామి, నారాయణం సీతారామయ్య, రామనారాయణం అర్చకులు పివిజె చాణక్య తదితరులు పాల్గొన్నారు.

### పులివెందులలో కాల్పుల కలకలం..

## ఒకరి మృతి



వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు అయిన సునీల్ యాదవ్ కు బంధువు.. ఈకేసులో సీబీఐ అధికారుల విచారణ ఎదుర్కొన్న భరత్ యాదవ్ తాజాగా కడప జిల్లా పులివెందులలో కాల్పులు జరిపారు. గతంలో భరత్ ను సీబీఐ అధికారులు ప్రశ్నించారు. ఇప్పుడు ఓ ఆర్థిక తగాదాలో భరత్ యాదవ్ కాల్పులు జరపడం.. ఒకరు మరణించడం.. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడం కడప జిల్లాలో చర్చనీయాంశమైంది.

పులివెందులలో భరత్ కుమార్ యాదవ్ అనే వ్యక్తి జరిపిన కాల్పుల్లో దిలీప్ అనే వ్యక్తి మృతిచెందాడు. మరో వ్యక్తి భాషాకు తీవ్ర గాయాలయ్యాయి. డబ్బుల విషయంలో భరత్ కుమార్ యాదవ్ కు దిలీప్ కు మధ్య గొడవలు అయినట్టు సమాచారం. పులివెందుల పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద కాల్పులు జరిగాయి.

భరత్ కుమార్ దిలీప్ మధ్య ఆర్థిక వివాదాలు నడుస్తున్నాయని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా వీరి మధ్య ఘర్షణ జరిగిందని.

ఇంటికి వెళ్లి తుపాకీ తీసుకువచ్చిన భరత్ కుమార్ యాదవ్ అక్కడే ఉన్న దిలీప్ మహబూబ్ పాషాలపై కాల్పులు జరిపాడు. ఐదు రౌండ్లు కాల్చాడని మహబూబ్ తెలిపాడు.

గాయపడ్డ వీరిని వెంటనే స్థానికులు పులివెందులలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో దిలీప్ చనిపోయాడు. మహబూబ్ పాషా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది.

కాల్పులు జరిపిన భరత్ కుమార్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయినట్లు తెలుస్తోంది. భరత్ కుమార్ గతంలో రిపోర్టర్ గా పనిచేసినట్టు ప్రచారం సాగుతోంది.

## నగరాలను ముంచే కిమ్ 'సునామీ క్షిపణి'..

ఉత్తర కొరియా నియంత కిమ్ చేసిన ప్రకటనతో ఉలిక్కిపడ్డ ప్రపంచానికి.. తాజాగా విడుదలైన దృశ్యాలు చూసి కంటిమీద కునుకు ఉండడం లేదు. శత్రు నౌకల్ని, నగరాలను అమాంతం ముంచేసేలా సునామీని సృష్టించే సామర్థ్యం తమకు ఉందని తెలుపుతూ కిమ్ ఆ దృశ్యాలను విడుదల చేశారు. సునామీని పుట్టించే అణు సామర్థ్యమున్న అండర్ వాటర్ డ్రోన్ 'హెయిల్'ను విజయవంతంగా పరీక్షించినట్టు ప్రకటించిన ఉత్తర కొరియా.. ఆ దృశ్యాలను విడుదల చేసింది.

# మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడమే వైఎస్ జగన్ ప్రధాన ధ్యేయం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండల స్థాయి వైయస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో వేలాది మంది మహిళా సంఘం సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి పార్వతీపురం రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ ఆసరా 3వ విడత కార్యక్రమం ఈనెల 25వ తేదీన సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా ప్రారంభం కాగా అందులో భాగంగా పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో గల పార్వతీపురం మండలం స్థాయిలో మంగళవారం నాడు వెంకంపేట గ్రామం వద్ద వేలాది మంది మహిళా సంఘం సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే సారథ్యంలో మూడవ విడత కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఇబ్బందులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తన 3,648 కిలో మీటర్ల సుదీర్ఘమైన "పాదయాత్ర"లో కళ్ళారా చూసి, చలించి ఎన్నికల రోజు వరకూ అనగా తేది. 11.04.2019 నాటికి ఉన్న మనమహిళల అక్క చెల్లమ్ములకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా సంఘం పొదుపు ఖాతా ద్వారా అందిస్తారని తెలియచేయడం జరిగింది అని, దీనిని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "నవరత్నాలు"లో కూడాచేర్చడం జరిగినది అని తెలిపారు. అంతేకాకుండా 2016లో రద్దు అయిన సున్నా వడ్డీ పథకాన్ని మళ్ళీ పునరుజ్జీవింప చేస్తానని చెప్పడం జరిగింది అని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడుతుంది అని తెలిపారు. మన ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మహిళలు అంతా ఆర్థికంగా అభివృద్ధి చెంది మీ అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ పథకంను తీసుకొని రావడం జరిగినది అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను ఋణ విముక్తుల్ని చేసేందుకు వై.యస్.ఆర్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టి, ఇచ్చిన మాట ప్రకారం 11.04.2019 ఎలక్షన్ తేది నాటికి యస్.యల్.బి.సి వారి తుది జాబితా ప్రకారం 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్కచెల్లెమ్మలకు ఉన్న అప్పు నిల్వ రూ. 25,571 కోట్లను 4 విడతల్లో చెల్లిస్తానని చెప్పి, ఇప్పటి వరకు రెండు విడతలలో రూ. 12,758.28 కోట్లను మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో జమచేయడం జరిగింది అని గుర్తు చేశారు.మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దటం కొరకు, మహిళల జీవితాల్లో

మరిన్ని కాంతులు తీసుకు రావాలని వారి కుటుంబంలో సుస్థిరమైన ఆదాయం రావాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మనకు మనంగా సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ఈ డబ్బును ఉపయోగించు కావాలనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేయడం జరిగింది ఎమ్మెల్యే తెలిపారు. మనలను మనకాళ్ళ మీద నిలబడేటట్టుగా చేయుటకు, మనజీవనోపాధిని మెరుగు పర్చుకొనే విధంగా, మొదటి ఏడాది అమూల్, హిందూస్తాన్ యూని లివర్, ఐ.టి.సి., ప్రొక్టర్ అండ్ గ్యాంబల్, అలానా వంటి వ్యాపార దిగ్గజాలతో బ్యాంకులతో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. అలానే రెండవ ఏడాది అజియో రిలయన్స్, గ్రామీణ వికాసకేంద్రం, టేనేజర్, మహేంద్ర & ఖేతి సంస్థలతో ఒప్పందాలు చేసుకొని మనకు వ్యాపార మార్గాలు చూపించి, ఆసరా, చేయూత, సున్నా వంటి పథకాలతో మనకు సుస్థిరమైన ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారు మన ముఖ్యమంత్రి వై.యస్.ఆర్ ఆసరా మూడవ విడత ప్రారంభం చేసే ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన మాట ప్రకారం వై.యస్.ఆర్ సరా మొత్తం 7.98 సంఘాలలోని



78,94లక్షల అక్క చెల్లెమ్మలకు లబ్ది చేకూరేలారూ.6,419,89 కోట్లు నేరుగా మనమహిళా సంఘాల పొదుపు ఖాతాలలో మార్చి 25 వ తేది నుంచి ఏప్రిల్ 05 వ తేది వరకు జమచేయడం జరుగుతుంది అని తెలిపారు. ఇప్పుడు ఇస్తున్న మూడవ విడత వై.యస్.ఆర్ ఆసరా మొత్తం ను కలుపుకొని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు రూ.19,178.17 కోట్లు లబ్ధిచేకూర్చడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతని, ఏ ప్రభుత్వంలో దక్కని గౌరవం మన ప్రభుత్వంలో మహిళలకు దక్కుతుందని, అన్ని పథకాలు కూడా మహిళలు పేరని ఇచ్చి మహిళలు ఆర్థికంగా పరిపుష్టిని సాధించే విధంగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కావున మహిళలందరూ కూడా ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా మెరుగుపడి కుటుంబాలను అభివృద్ధి చేసు కోవాలని తెలుపుతూ మన గౌరవ సీఎం వైఎస్ జగన్ కి మహిళలు అంతా కూడా కృతజ్ఞతలుగా ఉంటూ వచ్చే సాధారణ ఎన్నికల్లో మళ్ళీ సీఎం గా గెలిపించుకోవాలని అందుకు మనమందరం కూడా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్పర్సన్ మరడాణ భాగ్యశ్రీ, మండల వెలుగు సమాఖ్య అధ్యక్షులు రేవతమ్మ, పంటపాటి అధ్యక్షులు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వైస్ ఎంపీపీలు సిద్ధా జగన్నాథరావు, పూడి శంకరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మహిళా సంఘం సభ్యుల, మహిళలు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ఎంవిఆర్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుక

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ వాణిజ్య వేత్త, సంఘ సేవకులు, ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు, సూర్యకుమారిలా ప్రథమ పుత్రుడు రాజేష్ వివాహ వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన రిసెప్షన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తణుకు గోటేరు గ్రామ వాస్తవ్యులు పట్టెం లక్ష్మణరావు, లక్ష్మీ సుందరి బాయ్ దంపతుల ఏకైక పుత్రిక ఫిజియోథెరిపిస్టు ప్రియ రమ్య రాజేష్ ల వివాహ వేడుక తణుకులో 26న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లిలో రిసెప్షన్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు.. ముందుగా స్థానిక నర్సింగరావుపేట నుండిముత్యాల వెంకటేశ్వరరావు స్వగృహం నుండి సాయంత్రం ఊరేగింపు ప్రారంభమైంది. వధూవరులు రాజేష్ రమ్యలు ఊరేగింపు రథాన్ని అధిరోహించారు. భారీ బాణాసంచా వెలుగుల మధ్య, ఊరేగింపు జరిగింది . వివిధ రాష్ట్రాల



నుండి వచ్చిన కళాకారుల కార్యక్రమాలతో పాటునేల , పంజాబీ సన్నాయి మేళాలతో, గరగలు, పులి వేషాలు, అమ్మవారి వివిధ రూపాలు, తీన్మార్ వాయిద్యాలు తో ఊరేగింపు అడుగడుగునా ప్రతి ఒక్కరిని ఆశ్చర్య చకితులను చేశాయి. ఈ కార్యక్రమాలకు అదరపు ఆకర్షణగా విద్యుత్ అలంకరణ కనులు విరుముట్లు గొలిపే విధంగా ఏర్పాటు చేశారు. వివాహ వేడుక వద్ద జబర్దస్త్ టీం, సినీ కళాకారులు, ఆర్కెస్ట్రా ఆహ్లాదపరిచాయి. ఊరేగింపు రిసెప్షన్ వద్దకు చేరుకోగానే నూతన వధూవరుకు పచ్చి పూలతో అతి సుందరంగా ఏర్పాటు చేసిన వివాహ వేదిక పై ఆసీనులయ్యారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఎం వి ఆర్ అభిమానులు బంధువులు స్నేహితులు నూతన వధూవరులకు అభినందనలు ఆశీస్సులు అందజేశారు.

## ఆర్డీఓ ఆధ్వర్యంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేయడం జరుగుతుందని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి బీవీ రమణ అన్నారు. మంగళవారం కాకినాడ ఆర్డీవో బీవీ రమణ అధ్యక్షతన డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ డీఎస్పీ కె.మురళీకృష్ణా రెడ్డితో పాటు జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం, డా. మోకా పవన్ కుమార్, బండి వీరలింగేశ్వరరావు, పిల్లి జ్యోతి, గంగవంసం త్రినాథ్ దేవ్తో పాటు డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు, వివిధ మండలాల తహసీల్దార్లు హాజరయ్యారు. తొలుత కాకినాడ డివిజన్లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులు, వాటి పురోగతి, బాధితులకు సహాయం పంపిణీ, ఉపాధి కల్పన, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు, గత సమావేశ నిర్ణయాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బీవీ రమణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసులకు సంబంధించి పెండింగ్ లో కేసులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన బాధితులకు



సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాకినాడ డివిజన్ పరిధిలో ఉన్న మండల రెవెన్యూ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ఏటువంటి జాప్యం లేకుండా ఆయా మండల తహసీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. డివిజన్ స్థాయి సభ్యులు లేవనెత్తిన అంశాల పరిష్కారానికి సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్డీవో రమణ తెలిపారు.

కాకినాడ డీఎస్పీ కె.మురళీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు సాపె సుధాకర్, సిద్ధమటపు రాజు, కాకినాడ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ మండలాల తహసీల్దార్లు, సాంఘిక సంక్షేమ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## హనుమాన్ చాలీసా పఠించిన భక్త బృందం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దిబ్బ వీధి సీతారామ దేవస్థానంలో మంగళవారం ఆలయ పాలకవర్గం హనుమాన్ చాలీసా పఠనం కార్యక్రమాన్ని నిర్వహించింది. మహిళ భక్త బృందం 18 పర్యాయాలు హనుమాన్ చాలీసా పఠించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాడి భాస్కరరావు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో బండారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక దేవస్థానం నూతన కార్య నిర్వహణ అధికారి బండారి ప్రసాద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## డిప్యూటీ సీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన డీఈవో వెంకటలక్ష్మమ్మ



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనకాపల్లి జిల్లా విద్యాధికారిణిగా ఎం.వెంకట లక్ష్మమ్మ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుని తారువలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్నా, జరగనున్న పరీక్షల ఏర్పాట్లపైన, పాఠశాలలో నూతనంగా అమలవుతున్న రాగి జావ పంపిణీ పై డీఈఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో , వైఎస్సార్సీపీకి జిల్లా టీచర్స్ పెడరేషన్ అధ్యక్ష్యులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488